Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో

చెత్తపై పన్ను వేసి..85లక్షల టన్నుల చెత్త పెట్టి పోయారు

విజయవాడ Vijayawada


సంపుటి:14 సంచిక:112 మంగళవారం సెప్టెంబరు 09, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :8 వెల: 3 రూ

Vol.No.14 Issue No.112 Tuesday 09 September 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 8 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# విశాఖ అభివృద్ధికి రూ.553 కోట్లతో నూతన ప్రాజెక్ట్

**◆ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం ◆దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్–2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవిఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ - లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం – నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

## పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు .. టీటీడీ ఈఓగా మళ్లీ అనిల్ కుమార్ సింఘాల్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును సైతం ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది ప్రభుత్వం.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది ప్రభుత్వం.

మిగతా 2లో..

## ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి: మంత్రి నాదెండ్ల



ప్రజాభూమిప్రతినిధి,ఏలూరు
రాష్ట్రంలో ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తూ, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాంటి అక్రమార్కులపై సాధారణ 6ఏ కేసులు కాకుండా, నేరుగా పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమా వేశంలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో యూ రియా కొరత ఉందంటూ వస్తున్న ప్రచారంలో

మిగతా 2లో..

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

## మంత్రి కొలుసు పార్థసారథి

**◆యూరియా కొరతపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్న పార్థసారథి ◆రైతుల్లో కృత్రిమ భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందే ప్రయత్నమని ఆరోపణ◆తాము 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని వెల్లడి**



**◆వ్యవసాయం, సాగునీటిపై చర్చకు రావాలని వైసీపీకి సవాల్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని ఆయన మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

యూరియా కొరత లేదు.. లెక్కలు ఇవిగో!

యూరియా విషయంలో వాస్తవాలను వక్రీకరించి, లేని కొరతను సృష్టిస్తున్నారని పార్థసారథి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకు తగ్గట్టుగానే ఎరువుల సరఫరాలో పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. "జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారు. కానీ మేము ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చాం. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశాం. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుంది. వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో..



# జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్..

## నిరుద్యోగ రేటు కేవలం 2 శాతమే

**◆జీ20 దేశాల్లోనే అత్యల్పంగా భారత్‌లో నిరుద్యోగ రేటు◆కేవలం 2 శాతంగా ఉందని వెల్లడించిన కేంద్ర మంత్రి మాండవీయ◆ప్రపంచ ఆర్థిక వేదిక నివేదికను ఉటంకించిన మంత్రి◆ఎన్సీఎస్ పోర్టల్ ద్వారా అందుబాటులో 44 లక్షల ఉద్యోగాలు ◆యువత కోసం రూ. 2 లక్షల కోట్లతో ఐదు కీలక పథకాలు◆మెంటర్ టుగెదర్, క్విక్కర్‌తో కేంద్ర కార్మిక శాఖ ఒప్పందాలు**

న్యూఢిల్లీ: భారతదేశం ఉద్యోగ కల్పనలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన జీ20 దేశాలతో పోలిస్తే మన దేశంలోనే నిరుద్యోగ రేటు అత్యల్పంగా ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్) విడుదల చేసిన 'ది ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ 2025' ప్రకారం భారతదేశంలో నిరుద్యోగ రేటు కేవలం 2 శాతంగా నమోదైందని ఆయన స్పష్టం చేశారు.సోమవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాండవీయ ప్రసంగించారు. దేశ ఆర్థిక వృద్ధికి అనుగుణంగా అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ పథకాలు ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు 'మెంటర్ టుగెదర్', 'క్విక్కర్' సంస్థలతో కార్మిక మంత్రిత్వ శాఖ అవగాహన

మిగతా 2లో..



# రాజకీయాల్లోకి వైఎస్ రాజారెడ్డి ?

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
ఎవరీ రాజారెడ్డి అని ఆశ్చర్యపోనవసరం లేదు. వైఎస్సార్ కుటుంబంలోనే కొత్త తరం యువకుడు అని గుర్తుకుంచుకుంటే చాలు. నిజానికి రాజారెడ్డి అంటే వైఎస్సార్ తొలి తరం పేరు గుర్తుకు వస్తుంది. వైఎస్సార్ కి ఆయన తండ్రి.

అయితే ఆ పేరుతో వైఎస్సార్ కి ఒక మనవడు ఉన్నాడు. వైఎస్ షర్మిల కుమారుడే ఈ రాజారెడ్డి. ఇపుడు నవతరం ప్రతినిధిగా రాజకీయాల్లోకి రాజారెడ్డి అడుగు పెడుతున్నారు అన్న ప్రచారం అయితే చక్కర్లు కొడుతోంది. తన తల్లి ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారానే అరంగేట్రం చేయడానికి రా జారెడ్డి చూస్తున్నారు అని అంటున్నారు. దా నికి శుభారంభంగా తల్లి షర్మిలతో కలసి రాజా రెడ్డి కర్నూల్ కి వస్తున్నారు అని అం టున్నారు.

నాల్గవ తరం ఎంట్రీ : వైఎస్సార్ ఫ్యామిలీలో తొలి తరంలో రాజారెడ్డి రాజకీయాల వైపు నడిచారు. ఆయన పులివెందుల సర్పంచ్ గా పనిచేశారు. ఆయన సతీమణి వైఎస్సార్ తల్లి కూడా పులివెందుల సర్పంచ్ గా చేశారు. ఇక వైఎస్సార్ ని రాజకీయాల్లో ప్రోత్సహించింది రాజా రెడ్డి అని చెబుతారు. వైఎస్సార్ వారసుడిగా జగన్ 2009లో కడప నుంచి ఎంపీగా పోటీ చేయడంతో ఎంట్రీ ఇచ్చారు. ఇక వైఎస్సార్ తనయ షర్మిల కూడా భారీ పాదయాత్ర నిర్వహిస్తూ వైఎస్సార్ పార్టీ కోసం పనిచేయడం



మిగతా 2లో..

## తెలంగాణలో దసరా సెలవులను ప్రకటించిన సర్కారు

**◆సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ◆జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు ◆ఉత్తర్వులను జారీ చేసిన ప్రభుత్వం**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, తెలంగాణలో దసరా పండుగ అత్యంత ఘనంగా జరుగుతుంది. దేవీ నవరాత్రుల కోసం హైదరాబాద్ నగరంలోని పలు వీధుల్లో అమ్మవారి విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తారు. 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. బతుకమ్మ ఆట,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇక, ఈ ఏడాది దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ప్రాంతాలను బట్టి పండుగ జరుపుకునే తేదీలో తేడా ఉంటుంది.

## మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: రేవంత్ రెడ్డి





**◆ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన◆నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి◆సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతామని వ్యాఖ్య**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమవడంతో పాటు, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా ఉస్మాన్ సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు.

మిగతా 2లో..




# ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

## - ఎన్నికల కమిషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: బిహార్‌లో ఎన్నికల కమిషన్ కొనసాగిస్తున్న ఎస్ఐఆర్ డ్రైవ్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదుకావడానికి 12వ నిర్దేశిత డాక్యుమెంట్‌గా ఆధార్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆధార్‌ను గుర్తించేందుకు ఈసీ అధికారులు నిరాకరిస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంపై అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలిచ్చింది.

మిగతా 2లో..

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా రెడీ


న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. ఈ ఎన్నికకు దూరంగా ఉంటామని ఇప్పటికే బీఆర్ఎస్, బీజేడీలు ప్రకటించాయి.

రాధాకృష్ణన్ Vs సుదర్శన్

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి స్థానాన్ని భర్తీ చేసేందుకు మంగళవారం జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం జరగనున్న ఈ ఎన్నికలో ఎన్‌డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

మిగతా 2లో..

## ఉప రాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేసేది ఎవరంటే..




న్యూఢిల్లీ: బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' కూటమి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు.

ప్రజాభూమి

మంగళవారం ,సెప్టెంబరు 09, 2025



# సంపాదకీయం

## విదేశాల్లో భారతీయుల బాట.. కలల వెంబడి కష్టాల వలయం



“ఓసారి అమెరికా చేరితే జీవితం సెట్ అయి పోతుంది”, “కెనడా వెళ్తే భవిష్యత్తు బంగారం లాంటిది”, “ఆస్ట్రేలియాలో చదివితే కరీర్ సురక్షితం” .. ఇలా చాలా మంది యువత మనసులో ఈ ఆలోచనలు గాఢంగా గూడు కట్టుకున్నాయి. చదువుకోసం, ఉద్యోగం కోసం, వ్యాపార అవకాశాల కోసం వేల కిలో మీటర్ల దూరం వెళ్ళే భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. కానీ ఆ కలల వెనక దాగి ఉన్న వాస్త వం అంత సులభం కాదు.హైదరాబాద్ నుంచి చదువుల కోసం అమెరికాకు వెళ్లిన అనిల్ కథ వింటే అర్థమవుతుంది. రెండు ఏళ్ళు కష్టపడి మాస్టర్స్ పూర్తి చేశాడు. కానీ వీసా పొడిగిం పులో ఇబ్బందులు మొదలయ్యాయి. భారీ ఫీజులు, ఎప్పటికప్పుడు కొత్త నియమాలు, సోషల్ మీడి యా అకౌంట్ల వివరాలు ఇవ్వాల్సిన పరిస్థితి. “ఒక వైపు కల, మరోవైపు ఆం దోళన” అనిల్ మాటల్లో అమెరికా జీవితం అదే. మెల్‌బోర్న్‌లో చదువుతున్న రమ్య చెబుతుంది. “ఇక్కడ చదువుకోవడం గొప్ప అనుభవం, కానీ రోడ్ల మీద నడిచేటప్పుడు భయం వెంటాడుతుంది”. ఎందుకంటే జాత్యాహం కారం ఘటనలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి. దేవాలయాలపై దాడులు, విద్యార్థులపై దాడులు... ఇవి కొంతమందిని వెనక్కి వెళ్లిపోవాలా? అన్న ఆలోచనలో పడేస్తున్నాయి. కెనడా – స్వర్గధామం నుంచి సవాళ్ల దారి కొన్ని సంవత్సరాల క్రితం కెనడా అంటే ప్రతి విద్యార్థి కల. సులభమైన వీసాలు, చౌకైన విద్య, అంతర్జాతీయ ఒత్తిడి లేని జీవితం. కానీ ఇప్పుడు అక్కడ పరిస్థితి మారింది. ఇళ్లు దొరకకపోవడం, అద్దెలు ఆకాశాన్నంటడం, ఉద్యోగాలు దొరకకపోవడం వల్ల చాలా మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. “కల నెరవేరింది కానీ ఊహించిన సుఖం రాలేదు” అని చెప్పే వారు పెరుగుతున్నారు.ఇది కేవలం వారి సమస్య కాదు. మన ప్రవర్తన, మన ఆచారాలు కూడా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇండియాలో సహజంగా అనిపించే కొన్ని విషయాలు రోడ్లపై గుంపులు కూర్చోవడం, పెద్దగా శబ్దం చేయడం, ర్యాలీలు నిర్వహించడం విదేశాల్లో స్థానికులకు అసహనంగా అనిపిస్తాయి. వారి సంస్కృ తిని గౌరవించడం, వారి చట్టాలను కచ్చితంగా పాటిం చడం తప్పనిసరి. రెండు వైపుల వాస్తవం ఒకవైపు మనవాళ్లు కష్టపడి పనిచేస్తే, ఆ దేశాల ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం అవుతున్నారు. ఐటీ నుంచి మెడికల్ వరకు ప్రతి రంగంలోనూ భారతీయుల కృషి అమూల్యం. మరోవైపు, అక్కడి స్థానికులు “మన ఉద్యోగాలు పోతున్నాయి, అవకాశాలు తగ్గుతున్నాయి” అనే ఆందోళనతో వ్యతిరేకత పెంచుతున్నారు. ఈ రెండింటి మధ్యలో మనవాళ్లు బతుకు తున్నారు. ప్రవాస భారతీయులు సంపాదించే ప్రతి రూపాయి వెనక ఇక్కడి కుటుంబం, ఇక్కడి గ్రామం, ఇక్కడి దేశం ఉంది. అందుకే వారి ప్రవర్తనపై, వారి ఇమేజ్‌పై ఎక్కువ బాధ్యత ఉంటుంది. “రోమ్‌లో ఉంటే రోమన్‌లా ఉండాలి” అనే మాట మనసులో దించుకుంటేనే, “విదేశాల్లో భారతీయుల రోజులు బాగోలేవు” అనే మాటను ప్రస్తుతం అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# రాజకీయాల్లోకి వైఎస్ రాజారెడ్డి ?

మొదటిపేజీ తరువాయి

ద్వారా 2013లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తరువాత ఆమె తన అన్న వైఎస్ జగన్ ని తో విభేదించి 2021లో వైఎస్సార్ టీపీని ఏర్పాటు చేశారు. 2023లో దానిని కాంగ్రెస్ లో విలీనం చేసి 2024 జనవరిలో ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఆమె కుమారుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం అవుతోంది అని అంటున్నారు.

తల్లితో కలిసి రావడంతో : రాజారెడ్డి విషయానికి వస్తే అమెరికాలో చదువుకున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో అతనికి వివాహం జరిగింది. తన తల్లితో కలిసి తాత వైఎస్సార్ వర్ధంతికి జయంతికి ఆయన ఇడుపులపాయలో పెద్దాయన సమాధి వద్ద నివాళి అర్పిస్తూ కనిపిస్తారు అంతకు మించి ఆయన రాజకీయంగా ఏమీ సందడి చేసింది లేదు. ఈ క్రమంలో అకస్మాత్తుగా తల్లితో కలసి తొలిసారి రాజకీయ కార్యక్రమానికి రాజా రెడ్డి హాజరు అవుతున్నారు అంటే దాని మీదనే అతి పెద్ద చర్చ సాగుతోంది. రాజకీయాల పట్ల ఆసక్తి ఉంటేనే వారసులు ఎవరైనా ఈ వైపుగా తొంగి చూస్తారు. అలాంటిది షర్మిలతో పాటు వస్తున్నాడు అంటే ఆ యువకుడికి కూడా రాజకీయ అభిలాష ఉందని అంటున్నారు.

అమ్మమ్మ విజయమ్మ దీవెనలతో : ఇక కర్నూల్ మార్కెట్ యార్డు వద్ద ఉల్లి రైతులను పరామర్శించేందుకు పీసీసీ చీఫ్ హోదాలో షర్మిల వస్తున్నారు.

ఆమెతో పాటుగా హైదరాబాద్ లోని తన ఇంటి నుంచి రాజారెడ్డి బయలుదేరారు. ఇక్కడ విశేషం ఏమిటి అంటే తన అమ్మమ్మ విజయమ్మ దీవెనలు ఆయన తీసుకోవడం. బయటకు వచ్చి మరీ విజయమ్మ మనవడిని ఆశీర్వదించారు అంటే ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు అని అంటున్నారు. వైఎస్సార్ సతీమణిగా ఆమె దీవెనలతో యువనేతగా ఎదిగేందుకు రాజారెడ్డి రంగంలోకి దిగబోతున్నారు అని అంటున్నారు.

గత కొంతకాలం నుంచే : ఇపుడు అయితే బయటకు వచ్చింది కానీ గత కొంతకాలంగానే రాజారెడ్డి రాజకీయాల్లోకి రావాలనుకుంటున్న విషయం అయితే చర్చగా ఉందని చెబుతున్నారు. ఏపీలో చూస్తే కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ కుటుంబానికి మధ్య ఎంతో అనుబంధం ఉంది. ఆ పార్టీ నుంచే రాజారెడ్డి తన రాజకీయ అరంగేట్రం చేస్తారు అని అంటున్నారు.

ఇక కాంగ్రెస్ ఏపీలో ప్రస్తుతం ఇబ్బంది పడుతోంది. సరైన ప్రజాకర్షణ శక్తి ఉంటే పార్టీ తిరిగి పుంజుకుంటుంది అని అంటున్నారు.

షర్మిల తన శక్తి మేరకు పనిచేస్తున్నా యువ తేజంగా కుమారుడు రంగంలో ఉంటే మరింతగా జనంలోకి పార్టీ వెళ్తుందని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే వైఎస్ షర్మిల వైసీపీ నుంచి అన్న జగన్ నుంచి దూరం జరిగి సొంత పార్టీ పెడతారు అని ఒక టీడీపీ అనుకూల మీడియా అప్పట్లో రాసిన వార్త నిజం అయింది. ఇపుడు అదే మీడియా రాజారెడ్డి రాజకీయ అరంగేట్రం కచ్చితంగా ఉంటుందని చెబుతోంది అంటే ఇది కూడా జరిగి తీరుతుందని అంటున్నారు. మొత్తం మీద ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి ఈ ఫ్యాక్టర్ ని కూడా ఉపయోగించుకుంటారు అని అంటున్నారు.

## మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారని ఆయన గుర్తుచేశారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం పీజేఆర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్మరించుకున్నారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పథకాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తానని తెలిపారు.

హైదరాబాద్‌కు దాహార్తి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నల్గొండ ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. మూసీ ప్రక్షాళనపై ఎవరు అడ్డం పడ్డా ముందుకెళ్తున్నామన్నారు. మూసీ కాలుష్యం నుంచి నల్గొండ ప్రజలకు విముక్తి కల్పిస్తామని చెప్పారు. మూసీలో హైదరాబాద్ డ్రైనేజీ కలవకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌కు తాగునీరు అందుతుందన్నారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కొందరు తాటిచెట్టులా పెరిగినా బుద్ధి మాత్రం పెరగలేదంటూ ప్రతిపక్ష నేతకు చురకలంటించారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలు తీసుకు రావట్లేదన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే హైదరాబాద్‌కు గోదావరి జలాలు వస్తున్నాయని వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రాణహిత-చేవెళ్లతో రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర వెళ్లి అక్కడి సీఎంతో మాట్లాడతానన్నారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై వారితో చర్చలు జరుపుతామని తెలిపారు. పదేళ్లలో మూసీ ప్రక్షాళనపై కేసీఆర్ ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన హైదరాబాదులో ఎందుకు చేసుకోకూడదంటూ ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మోదీ, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా తమ తమ రాష్ట్రాల్లోని నదులను ప్రక్షాళన చేసుకోవచ్చా? అంటూ వ్యంగ్యంగా బీజేపీ నేతలను ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనతో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే వారి భయమన్నారు. మూడు నెలల్లో ప్రపంచ నగరాల్లో హైదరాబాద్‌ను మేటిగా తీర్చిదిద్దుతామని చెప్పారు.కాంగ్రెస్ సీఎంల ప్రణాళికల వల్లే హైదరాబాద్ ఈ స్థాయికి చేరుకుందని వివరించారు. కడుపులో విషం పెట్టుకుని ప్రాజెక్టులు ఆపకండంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. కలిసి రండి.. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం తిప్పికొడుతుందన్నారు.

## టీటీడీ ఈఓగా మళ్లీ అనిల్ కుమార్ సింఘాల్

మొదటిపేజీ తరువాయి

మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ అయ్యారు. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎమ్.టి.కృష్ణబాబును రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.

ఆరోగ్య శాఖ కార్యద ర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ అయ్యారు.అయితే అనిల్ కుమార్ సింఘాల్.. ఈ బదిలీతో మరోసారి టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2014లో టీడీపీ ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఐఏఎస్ బదిలీలు చేపట్టింది. ఆ సమయంలో సైతం అనిల్ కుమార్ సింఘాల్‌ను టీటీడీ ఈవోగా బదిలీ చేసింది. నాటి నుంచి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల వరకు అనిల్ కుమార్ సింఘాల్ అదే పదవిలో కొనసాగిన సంగతి తెలిసిందే.

## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ఆధార్‌ను విలువైన ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఆధార్ ప్రామాణికత, వాస్తవికతను పరీక్షించే అధికారం అధికారులకే అప్పగిస్తున్నామని తెలిపింది. ఫీల్డ్ ఆఫీసర్లకు ఈ మేరకు వెంటనే ఆదేశాలివ్వాలని న్యాయమూర్తులు సూర్య కాంత్, జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరసత్వం, వయస్సు నిర్ధారణ వంటి విషయాలలో ఆధార్‌ను కచ్చితమైన లేదా ఏకైక ఆధారంగా పరిగణించలేమని కూడా ధర్మాసనం పేర్కొంది.బిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆర్జేడీ తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ తన వాదనలు వినిపించారు. ఆధార్‌ను ఉద్దేశపూర్వకంగానే ఈసీఐ మినహాయిస్తోందన్నారు. 11 నోటిఫైడ్ డాక్యుమెంట్లను మినహా వేటినీ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అంగీకరించడం లేదని చెప్పారు. ఆధార్ వంటి యూనివర్సల్ డాక్యుమెంట్‌ను నిరాకరిస్తే ఇంక్ల్యూజివ్ ఎక్సర్‌సైజ్ అనే మాటకు అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ, కేవలం 'ఆధార్' ఆధారంగానే ఓటర్ స్టేటస్‌ను నిర్ధారించాలని పిటిషన్ల అభిప్రాయమా అని ప్రశ్నించారు. దీనికి సిబల్ సమాధానమిస్తూ, తాను 2025 ఎన్నికల జాబితాలో ఉన్నానని, ఇంక ప్రూవ్ చేసుకోవడం అనే ప్రశ్న ఎలా తలెత్తుందని అన్నారు. బీఎల్‌ఓలు తన పౌరసత్వాన్ని నిర్ధారించలేరని పేర్కొన్నారు.కోర్టులో కమిషన్ చెబుతున్న దానికి, గ్రౌండ్ లెవెల్లో అధికారులకు ఇస్తున్న ఆదేశాలకు మధ్య గ్యాప్ కనిపిస్తోందని బెంచ్ అభిప్రాయపడింది. తాము ఆదేశాలిచ్చినప్పటికీ ఆధార్ అక్కరలేకుండా 11 డాక్యుమెంట్లనే ఎందుకు కాపీలో ప్రస్తావిస్తున్నారని నిలదీసింది. దానికి ఈసీఐ తరఫు న్యాయవాది రాకేష్ ద్వివేదీ సమాధానమిస్తూ, ఎక్కడైనా పొరపాటు జరిగిందేమో చూస్తానని, ఆధార్ అంగీకరించాలనే కోర్టు ఇచ్చిన గత ఆదేశాలను కమిషన్ పబ్లిష్ చేసిందని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా రెడీ

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఓటింగ్‌ను ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి. ఈ ఎన్నికలో ప్రధాని తొలి ఓటు వేయనున్నట్లు తెలిపాయి. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్‌లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం 6 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఫలితాలను ప్రకటించనున్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్‌డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.బతుకమ్మ ఆట,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇక, ఈ ఏడాది దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ప్రాంతాలను బట్టి పండుగ జరుపుకునే తేదీలో తేడా ఉంటుంది.

## వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయాన్ని నాశనం చేసింది మీరు కాదా?

గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని పార్థసారథి నిప్పులు చెరిగారు. "రైతు బాంధవులం అని చెప్పుకునే మీరు, ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు చెల్లించలేదు. మీరు ఎగ్గొట్టిన రూ.1,624 కోట్ల ధాన్యం బకాయిలను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించింది. మీరు 42 లక్షల టన్నుల ధాన్యం కొంటే, మేము 68 లక్షల టన్నులు కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. మామిడి, పొగాకు, కోకో, ఉల్లి వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైతే, తమ ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్, ఆ ప్రాంత రైతుల జీవనాధారమైన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రద్దు చేసి వారిని నిండా ముంచారని విమర్శించారు.సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మంత్రి ఆరోపించారు. "పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసి, ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని స్థితికి తీసుకొచ్చారు. కానీ చంద్రబాబు 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మేము గతంలో నీటిపారుదల రంగానికి రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తే, మీరు కేవలం రూ.30 వేల కోట్లతో సరిపెట్టారు. కనీసం కాలువల మరమ్మతులు కూడా చేయలేదు. ఇప్పుడు మేం 2024-29 మధ్య సాగునీటి రంగానికి లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. దమ్ముంటే వ్యవసాయం, సాగునీటి రంగాలపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపిందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పార్థసారథి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మంత్రులందరికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారని ఆయన తెలిపారు.

## జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్..

మొదటిపేజీ తరువాయి

ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది.ప్రస్తుతం ఎన్సీఎస్ పోర్టల్‌లో దాదాపు 52 లక్షల కంపెనీలు, 5.79 కోట్ల మంది ఉద్యోగార్థులు రిజిస్టర్ చేసుకున్నారని మంత్రి వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 7.22 కోట్ల ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం 44 లక్షలకు పైగా ఉద్యోగాలు యాక్టివ్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ సమాచారం అందించడమే కాకుండా ఉపాధికి సంబంధించిన అన్ని సేవలకు దీనిని ఒకే వేదికగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభు త్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్దపీట వేసిందని మాండ వీయ గుర్తుచేశారు. యువతలో నైపుణ్యం, ఉపాధి కోసం రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో ఐదు ప్రధాన పథకాలను ప్రకటించిందని తెలిపారు. ఇందులో భాగంగా, రూ. 99,446 కోట్ల కేటాయింపులతో ప్రారంభించిన 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎం-వీబీఆర్‌వై) ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యమని పేర్కొన్నారు. వీరిలో 1.92 కోట్ల మంది తొలిసారిగా ఉద్యోగాల్లో చేరే యువత ఉంటారని అన్నారు.కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా ఉద్యోగార్థులకు మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. 'మెంటర్ టుగెదర్' భాగస్వామ్యంతో మొదటి ఏడాదిలోనే 2 లక్షల మంది యువతకు వ్యక్తిగత కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఇక 'క్విక్కర్' ఒప్పందం ద్వారా దేశవ్యాప్తంగా 1,200 నగరాల నుంచి రోజూ 1,200కు పైగా ఉద్యోగ ప్రకటనలను ఎన్సీఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచ నున్నారు. ఇది గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

### ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

మొదటిపేజీ తరువాయి

వాస్తవం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా కథనాలు, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం కారణంగా రైతులు ఆందోళనకు గురై అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని, దీనివల్లే అక్కడక్కడా తాత్కాలిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లాకు 33,762 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటికే 32,757 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని, మరో రెండు రోజుల్లో అదనంగా 2,200 టన్నులు అందుబాటులోకి వస్తాయని గణాంకాలతో సహా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధికంగానే ఎరువులను అందించామని గుర్తుచేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, యూరియా కొరతపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమంపై వైఎస్ఆర్‌సీపీకి చిత్తశుద్ధి ఉంటే, వారి హయాంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.1674 కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ బకాయిలన్నీ చెల్లించి రైతులను ఆదుకుందని తెలిపారు.ఎరువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 29 చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే 12 కేసులు నమోదు చేశామని, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలను బలోపేతం చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, జిల్లావ్యాప్తంగా 530 పంపిణీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఎరువులు అందిస్తున్నామని భరోసా ఇచ్చారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఫోన్ నంబర్లను రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు.

# ప్రజాభూమి



## నేత్రదానం పై అవగాహనా బైక్ ర్యాలీ చేసిన విశ్వదీప సేవా సంఘం సభ్యులు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆఖరిరోజు విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని కదిరిగేట్ నుండి ప్రారంభమై శివానగర్ గీతా నగర్ తేరుబజార్,అంజిమాన్ సర్కిల్, కళజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ కొత్తపేట, గాంధీనగర్, శాంతినగర్ ప్రాంతాలలో నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు కూడా నేత్రదానంపై అవగాహన చేసుకుని నేత్రదానం లో భాగస్వాములై భారతదేశంలో అందత్వ నివారణకు ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.తరువాత ప్రభుత్వ ఆసుపత్రి నందు రిటైర్డ్ డాక్టర్ నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరేటెండ్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ , డాక్టర్ మాధవి, డాక్టర్ విజయ, డాక్టర్ రాముడు , డాక్టర్ సత్యనిర్ధారణ్ సేవా సంఘం సభ్యుడు ఆప్టలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, రోటరీ క్లబ్ సభ్యులు నేత్రదానంపై వివరించారు.ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం అధ్యక్షులు గాజుల సురేష్ టి చంద్రశేఖర్ రెడ్డి, మాధవ, చంద్ర శేఖర్ జుజారు రఘు,ప్రభాకర్ రెడ్డి ధనుంజయ ఓబులయ్య, గాజుల శేషు నాగే శం,నాగార్జున వెంకటేష్ ఆదినారాయణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరంలో 9వ తేదీన కేతిరెడ్డి కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు విడుదల చేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన యూరియా,ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనీ, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి అని, ఉచిత పంటల భీమా పునరుద్దించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రపు శ్రీనివాసరెడ్డి తో పాటు అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు,వార్డ్ ఇంచార్జ్ లు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఎన్ డి ఏ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యము అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీన నిర్వహించే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయవంతం చేయడానికి ప్రతి నాయకుడు,పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి నాయకుడు వార్డులు గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేసి సభకు జన సమీకరణ చేసి ఎలా తీయాలన్న అంశాలపై దిశా నిర్ధాశం నిర్దేశించారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ పై వైసీపీ విష ప్రచారాలు చేస్తోందని వారు మండిపడ్డారు.గత ఐదేళ్లలో అధ్వానంగా ఉన్న రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషివల్లే నేడు రోడ్లన్నీ కూడా బాగా అవుతున్నాయని తెలిపారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలే కాదు చెప్పని వాటిని కూడా అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో వారు ఉన్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారెడ్డి,బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యామ్, సరితాల భాష, సరితాల దస్తగిరి, తోపుదుర్తి వెంకటరాముడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీని పరిశీలించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి డోలా వీరాంజనేయ స్వామిమాట్లాడుతూ. వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్బాటంగా ప్రకటించి నిర్మాణా లను గాలి కొదిలేసిందిను అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మిస్తాంమెడిసిన్ విద్యను ప్రభుత్వం ప్రవేటు పరం చేస్తుందంటూ లివైసీపీ ప్రజల్లో తప్పుడు ప్రచారాలు చేస్తోందిలిమార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు 18.8 శాతం మాత్రమే పూర్తి అయిందనిలిగత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క భవనం కూడా పూర్తి చేయలేదు అనిమార్కాపురం మెడికల్ కాలేజ్ పూర్తిచేసి 2026 - 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తాం. అనిమార్కాపురం, మదనపల్లె, పులివెందుల, అరకు లిమెడికల్ కాలేజీలను మొదట విడతగాపూర్తిచేస్తాం .అనిరాష్ట్రంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం కల్పించింది ఎన్డీఏ ప్రభుత్వమేవెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారులిమేము ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం, వెలిగొండ పూర్తి చేస్తామనీ ఆయన అన్నారు

## దేవాలయాల్లో భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తాం

### -తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని దేవాలయాల్లో భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. శనివారం నగరంలోని పెదవాల్తేరు లాసన్స్ బే కాలని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ తో కలసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం దేవాలయాల్లో భక్తుల సదుపాయాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ క్రొత్తగా ధర్మ కర్తల మండలిలో నియమించ బడిన వారంతా మంచి సేవాభావంతో ఉన్న వారేనని, వారు ఇంకా మరింత సమర్ధ వంతంగా పనిచేసి దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన బైరెడ్డి గోవిందరెడ్డి మాట్లాడుతూ దైవ సేవ చేయడానికి తనకు పార్టీ కల్పించిన మంచి అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పేరు తెచ్చుకుంటానని పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా అలజంగి ఈశ్వరరావు, నానాజీ, చిల్లకాట మణి, జగన్నాథ పద్మావతి, దశరథ రామయ్య, గొర్లె సుందరి దేముడు బాబు, జలగడుగుల రాధిక ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైరెడ్డి పోతన రెడ్డి, బొట్ట రమణ, కాళ్ళ శంకర్, పీతల అమరేంద్ర, చిన్నపిల్లి ఆనంద రెడ్డి, చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి, తారక్, గోపి, గొలగాని పోలారావు, తెడ్డు రాజు, కంభాపు శివారెడ్డి, దేవస్థానం ఈఓ ఆదినారాయణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

## 39 వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



పాత సాలిపేటలో శిదిలావస్థలో ఉన్న శ్రీ విఘ్నేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కురుపాం మార్కెట్లో ప్రస్తుత పరిస్థితి, అభివృద్ధి పనులపై ఈవో తో చర్చించిన ఎమ్మెల్యే ఆలయ పునర్నిర్మాణానికి, కురుపాం మార్కెట్ అభివృద్ధికి త్వరలో ప్రణాళిక రూపకల్పనపాతసాలిపేట లో విఘ్నేశ్వరశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శిధిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్మిస్తామని స్థానిక ప్రజలకు తెలిపారు. చరిత్ర కలిగినటువంటి ఆలయం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టి తీసుకోవచ్చారు. అనంతరం కురుపాం మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే వంశీ సందర్శించారు. మార్కెట్లో ప్రస్తుత పరిస్థితి గురించి అభివృద్ధి చేయాల్సిన అంశాల గురించి స్థానిక ఈవో శేఖర్ బాబును అడిగి తెలుసుకున్నారు. కురుపాం మార్కెట్ ఆధునికీకరణ పనులను త్వరలో చేపడతామని తెలిపారు. అనంతరం కొత్తరోడు అనుకున్న రామాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థాని కార్పొరేటర్ సాధిక్ , ఈవో శ్రీమతి రమాబాయి, శేఖర్, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రూ. 60లక్షల విలువైన 36 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### :6గురు స్మగ్లర్లు అరెస్ట్..!-లాగేజ్ వ్యాను, కారు తో సహా టూవీలర్ సీజ్..

ప్రజాభూమి, చంద్రగిరి:




తిరుపతి అలిపిరి చెర్లోపల్లి మార్గంలోని అటవీప్రాంతంలో కర్ణాటకకు తరలిస్తున్న 5 ఎర్రచందనం వేర్లతో 36 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఇంకా లగేజీ వ్యాను, కారు తో సహా టూ వీలర్ లను సీజ్ చేశారు. టాస్మ్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడుప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అటవీ సిబ్బంది చైతన్య, కిషోర్ లతో కలసి అలిపిరి నుంచి చెర్లోపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టింది. అరవింద్ ఐ ఆసుపత్రి సమీపంలో అటవీప్రాంతంలో కొన్ని వాహనాలు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఆరుగురిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా 27 ఎర్రచందనం దుంగలు లభించాయి. పరిసరాల్లో మరో 9 కనిపించాయి. మొత్తం 36 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 60 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన వారిని విచారించగా వారిలో .ముగ్గురు కర్నాటక లోని కట్టిగేనా హళ్లి, మరో ముగ్గురు అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు, దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఠాగూర్ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించబడును. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చెన్నుపాటి ఉషా రాణి కార్పొరేటర్ 8 వ డివిజన్ మాట్లాడుతూఅంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ముఖ్య ఉద్దేశం ఏమనగా అక్షరాస్యతను వ్యక్తులు సంఘాలకు అందించటం ఇది పిల్లల్లో విద్య పైనే కాకుండా వయోజనులపై కూడా ఉంటుంది ఒక వ్యక్తి ఏ భాషలోనైనా చదవటం రాయడం చేయగలిగితే అక్షరాస్యుడుగా పరిగణించబడతాడు.ఏడు సంవత్సరాల పైబడిన జనాభాలో ఇంకా సుమారు 20% నిరక్షరాస్యులుగా ఉన్నారు. అందులో వయోజనులు ముఖ్యంగా స్త్రీలు ఎక్కువ వారికి వయోజన విద్యా కార్యక్రమాల ద్వారా అక్షరాస్యులుగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద స్వచ్ఛంద సంస్థల మీద ఉంది అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమానికి ఠాగూర్ గ్రంథాలయానికి విచ్చేసి మహిళలు కూడా గ్రంథాలయానికి వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదవటం ద్వారా జ్ఞానాన్ని పొంది వారి పిల్లల్ని కూడా ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తూ ఠాగూర్ లైబ్రరీకి ఎప్పుడు నా సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. విద్యార్థి వికాస వాహిని సేవా సంస్థ అశ్వసన ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు విజయవాడ పౌరులు సందర్శించారు గ్రంథాలయ అధికారి రమాదేవి మాట్లాడుతూ పుస్తక పట్టణానికి వయోజన విద్యకు జ్ఞాపక శక్తికి వ్యక్తిత్వ వికాసానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి విజయవాడ పౌరులు విద్యావంతుల సహకారాన్ని కోరారు ఈ సందర్భముగా గ్రంథాలయాధికారి అనేక విధలు సహకరిస్తున్న విద్యార్థి వికాస వాహిని వ్యవస్థాపకులు వేములపల్లి కేశవరావు ని కార్పొరేటర్ ఉష రాణి ని దృశ్యాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలోరమేష్, రామారావు, రమణి, విజయ గ్రంథాల సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి - బత్తల శంకర్

ప్రజాభూమి, వేంపల్లె



సమాజంలోని మానసిక వికలాంగుల పైన ,దివ్యాంగుల పైన ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగి ఉండాలని బత్తల శంకర్ తెలిపారు. సోమవారం ఆయన మాతృమూర్తి కీర్తి శేషులు బత్తల వెంకటమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా వేంపల్లి లోని రాజీవ్ నగర్ కాలనీలోని అనాథ వృద్ధాశ్రమంలో మరియు పాత గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం లో మరియు గండి క్షేత్రం లోని వృద్ధులకు ఉదయం అల్పహారం అందజేశారు. మరియు వృద్ధులందరికీ బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు బత్తల నాగరాజు , కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## రైతన్నకు బాసటగా అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి.. గౌస్ మొహిద్దిన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.కూటమి ప్రభుత్వం రైతులపై అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైసిపి రైతు పోరుబాట కార్యక్రమం సెప్టెంబర్ 9 అనగా మంగళవారం నాడు వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం లో రైతులు కార్మికులు,కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆదివారం న ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ ఉచిత పంటల భీమా లను పునరుద్ధరించకపోవడం, కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు నిదర్శనం అని అన్నారు..యూరియాతో సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ,ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు.. ఈ నిరసన కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీలతో పాటువైసీపీకార్యకర్తలు,నాయకులు,అన్ని వర్గాల ప్రజలు రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సయ్యద్ గౌస్ మొహిద్దిన్ పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయురాలు దొడ్డ పావనికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా అవార్డు

ప్రజాభూమి మార్కాపురం



ఒంగోలులోని కలెక్టర్ హాలు లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పలు ప్రభుత్వ ఉపాధ్యాయులకు జాయింట్ కలెక్టర్ రోణ%శీ% కి గోపాలకృష్ణ, డీఈవో ఎ. కిరణ్ నో కుమార్ జిల్లా ఎస్పీ దామోదర్, సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ బి ఎన్ విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలందరూ పాల్గొన్నారు. పెద్దారవీడు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల .డి ఈ ఈ పి. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకి, సొంతం నిధులు ఖర్చుపెట్టి అనేక.కార్యక్రమాలు చేశారు, .ఉపాధ్యాయరాలు పావనికి ఈ అవార్డు రావడం పట్ల ఎంఈఓ 1 పి శ్రీనివాసులు , ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు వారితో పాటు ఉపాధ్యాయులు , గ్రామస్తులు పావని అభినందించారు. .జిల్లా స్థాయిలో ఎంపీక ఆవడం పై పాఠశాల హెడ్మాస్టర్ జోష్ణ, ఉపాధ్యాయులు పద్మావతి, సీతమ్మ, బీబీ, రాజు మరియు రెండు రాష్ట్రాల రజక సంఘం నాయకులు దేవునూటి శంకర్ పావనినీ. .తదితరులు అభినందించారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని వారు కొనియాడారు.

## మహబూబ్ అలీ నీ వరించినఆంధ్ర సేవారత్నఅవార్డు

### రంగసాయిరెడ్డి చేతుల మీదుగా అవార్డు.అందుకున్న.డాబీమహబూబ్ ఆలీ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రజాసంకల్ప వేదిక సమావేశంలో డాక్టర్ మహబూబ్ వలి ని మరియు వారి యొక్క సతీమణిని ప్రజాసంకల్ప వేదియ జాతీయ అధ్యక్షులు మాదిరే రంగ సాయి రెడ్డి శాలువాలతో సన్మానించారు ఆంధ్ర సేవా రత్న అవార్డు అందించారు మరియు ఒక షీల్డ్ ను బహుకరించారు . ఈ సందర్భంగా డాక్టర్ మహబూబ్ వలి మాట్లాడుతూఈ అవార్డును మాదిరే రంగ సాయి రెడ్డి . చేతుల మీద తీసుకోవడంఆనం.దదాయకం అని తెలిపారు ఈ సమావేశ అధ్యక్షులకు కమిటీ సభ్యులకు డాక్టర్ హబూబ్.అలీ.ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదాత పోరుకు తరలిరండి : అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరణ

### రైతులకు పార్టీ శ్రేణులకుఅన్నా రాంబాబు పిలుపు

ప్రజాభూమి మార్కాపురం





మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 9 తేదీ ఉదయం 10 గంటలకు మార్కాపురం గడియార స్తంభం నుండి ఆర్డీవో కార్యాలయం వరకులి జరగనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. రైతులు వారి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, పంట నష్టపరిహారం అందక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో ఉందని, రైతు కష్టాల్లో ఉంటే యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించి దళారీ లబ్ది పొందుతున్నారని అన్నా రాంబాబు అన్నారు. ఈ అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9వ తేదీన అన్ని ఆర్డిఓ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో రైతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కడప రిమ్స్ ఆసుపత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని రక్తదానం చేయడం ద్వారా లభించే ప్రతిఫలం, ప్రాముఖ్యత, ఆరోగ్యంపై వివరించారు. దాదాపు 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ విభాగాల కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు కోనప్ప, తిరుపతి రెడ్డి, అరుణ్ రెడ్డి, కోటేశ్వరి, హెచ్ఓడి రత్నకుమారి, రిమ్స్ వైద్యులు ఆశాదేవి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం , 9 సెప్టెంబర్, 2025

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 324

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



సంచార జాతుల వారి పిల్లలను విద్యకు దూరంచేయవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి తల్లిదండ్రులకు హితవు పలికారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,ఏలూరు ఆర్డిఓ యం. అచ్యుత అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, అర్జీలు స్వీకరించారు.ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి 324 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా సంచారజాతులకు చెందిన పలు కుటుంబాల పిల్లలకు ఆధార్ కల్పించాలని వారిని దత్తత తీసుకున్న వంగాయిగూడెం మున్సిపల్ ఎలిమెంట్రీపాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధనపు శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ వారిని కలిసి సంచార జాతుల పిల్లలకు ఆధార్ కార్డులు జారీ చేయాలనీ కోరారు,దీనిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ ఆ కుటుంబాల వారి సమస్యలను తెలుసుకుని వారికి అవసరమైన ఆధార్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కేసులు నమోదు

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట వీరభద్ర స్వామి ఆలయ కోటగట్టులో రాత్రి సమయంలో మద్యం సేవిస్తూ అస్తవ్యస్తం చేస్తున్నారని ఫిర్యాదులలో శనివారం వచ్చిన వార్తలకు తడికలపూడి ఎస్సై చెన్నారావు స్పందించారు. ఆదివారం రాత్రి చెన్నారావు ఆకస్మిక తనిఖీ చేసి మద్యం సేవిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా ఆలయాలు పాఠశాలల సమీపంలో మద్య సేవించినట్లయితే కఠిన శిక్షలకు గురవుతారని ఎస్ఐ హెచ్చరించారు. ఇకమీదట ఆకస్మిక తనిఖీలతో పాటు మఫ్టీ లో కూడా నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## హిందూ సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి - ఆర్ఎస్ఎస్ వెంకటస్వామి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రపంచ శాంతి, సమృద్ధి కోసం, సమరసతతో కూడిన సంఘటిత హిందూ సమాజ నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్).. కృషి చేస్తున్నదని... జంగారెడ్డిగూడెం ఖండ ఆర్ఎస్ఎస్ కార్యవాహ ఎన్ వెంకటస్వామి అన్నారు. నేడు జీలుగుమిల్లి మండల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయం నందు జరిగిన సమావేశంలో అతిధిగా పాల్గొని, మాట్లాడినారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, శీలవంతమైన సమర్ధవంతమైన దేశంగా భారతదేశాన్ని పరమ వైభవ్ స్థితికి తీసుకెళ్లడానికి, అవగాహన కలిగించడానికి... రాబోయే రోజుల్లో... విస్తరణ, హిందూ సమ్మేళనాలు, సత్సంగల్ ద్వారా హిందువుల్లో చైతన్యానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధన రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువులేటి కృష్ణమోహన్, చాట్రాతి ప్రసాద్, గుడ్ల రాంబాబు,పీవీ సుబ్బారెడ్డి, రేపాక గోపాలం, బొంతు రామకృష్ణ, కక్కిరాల అప్పారావు, మేకల శ్రీను, గద్దం రామకృష్ణ, టీ సర్వేశ్వరరావు, దుర్గారావు, క క్కిరాల మురళి, మంచినీళ్ళ శ్రీనివాసు, కోలా లక్ష్మణ్, కే మోహన్ రావు, కోరుకొండ రామ కృష్ణ, కొడవటి సత్యనారాయణ, నల్లపు సోమరాజు కంపా టి రాంచంద్రరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పెదపాడు శాఖా గ్రంధాలయం నందు సోమవారం నాడు" అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని" పురస్కరించుకొని ముందుగా గ్రంథాలయాధికారి దుగ్గిపోగు. జాన్ బాబు సరస్వతి దేవి చిత్రపటమునకు పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగి%శీ%ది ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతను పెంపొందించుటకు ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తులు ,సంఘాలకు వయోజన విద్య ద్వారా ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కుటుంబంలోని తల్లి అక్షరాస్యురాలైతై కుటుంబం మొత్తం అక్షరాస్యులుగా ఉండుటకు అవకాశం ఉంది. అని గనుక ప్రజలందరూ నిరక్షరాస్యతను వదిలి అక్షరాస్యత వైపునకు వెళ్లాలని అవగాహన కల్పించరు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనారు పాల్గొన వారికీ అల్పాహారం పంచి పెట్టడం జరిగింది.

## వితంతు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయండి మహాప్రభో.....

ప్రజా భూమి బుట్టాయగూడెం.




గత ప్రభుత్వం పాలనలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో పెన్షన్లకు దూరమై అనేకమంది వృద్దులు, వితంతువులు ఆవేదన చెందుతున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ తెలిపారు. బుట్టాయిగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం పెన్షన్ల కోసం వృద్ధులు, వితంతువులతో ప్రదర్శన నిర్వహించి, ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రెడ్డి గణపవరంకు చెందిన శివుడు వెంకటస్వామి చనిపోయి ఆరు సంవత్సరాలు, కొలుకులూరి వెంకటరత్నం అనే గృహిణి భర్తను కోల్పోయి తొమ్మిది సంవత్సరాలు, దంపనబోయిన అన్నపూర్ణ ఆమె భర్త సత్య నారాయణ చనిపోయి 8 సంవత్సరాలు గడిచిందని, వృద్ధులుగా ఉన్నటువంటి ఈ మహిళలు రెడ్డి గణపవరం సచివాలయం చుట్టూ కాళ్లు అరిగేలాగా తిరిగిన సచివాలయం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆన్లైన్ చేయ పోవటంలో పెన్షన్ మంజూరు కాలేదని చెప్పారు. వృద్ధులైన ఈ మహిళలు పెన్షన్ రాక రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ నుంచి వచ్చే పెన్షన్ లబ్ధి నష్ట పోయారని తెలిపారు. అర్హత కలిగినప్పటికీ పెన్షన్ లభించకపోవడంతో ఎస్టీ, బీసీ మహిళలకు అన్యాయం జరిగిందని కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏ కారణం చేత పెన్షన్ నమోదు చేయలేదనే విషయంపై విచారణ జరిపించి పేద వృద్ధులకు, వితంతువులకు న్యాయం చేయాలని ఫ్రాన్సిస్ అన్నారు. లేని పక్షంలో ఈ సమస్యపై రెడ్డి గణపవరం సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## గుంతల రోడ్లను సరి చేయించాలని వినతి

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం




జంగారెడ్డిగూడెం ఏలూరు ప్రధాన రహదారిలో దేవులపల్లి వద్ద రోడ్డు గుంతల మయంగా మారింది స్థానికులు వుయ్ వాంట్ రోడ్డు బోర్డు ఏర్పాటు చేశారు వాహనదారులు ఇది అధికారులకు ప్రజాప్రతినిధులకు సంకేతంగా ఉందని అంటున్నారు జంగారెడ్డిగూడెం మండలం నీలాలమ్మ ఆలయం నుంచి కామవరపుకోట మండలం తడికలపూడి వరకు రోడ్డున నిర్మించాలని ఈ మార్గాన వెళుతుంటే నరకంతో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక భయంతో ప్రయాణం చేయలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు పాలకులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుచున్నాను

## ఎనర్జీ సి నిధులు మూడు కోట్లు రావాల్సి ఉంది

### జీలుగుమిల్లి మండలానికి ఎన్ఆర్జిసి నిధులు వస్తాయా.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కళ్ళు కాయలుగా కాసేలాగా ఎదురుచూసిన ఉపాధి హామీ కార్మికులకు ఎట్టకాయలకు నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. జీలుగుమిల్లి మండలంలో 8 వారాల కార్మికుల ఉపాధి నిధులు త్వరలో రానున్నాయి. గతంలో నిధులు మంజూరు అయినప్పటికీ వేరే ఖాతా కు జమ చేయడంతో నేటి వరకు కార్మికుల నిధులు మంజూరు గాక అల్లాడిపోయారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల్లోనైనా జీలుగుమిల్లి మండలానికి నిధులు జమవుతాయని ఉపాధి కార్మికులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఉపాధి' శ్రామికులకు రూ.1,668 కోట్ల పెండింగ్ వేతనాలు విడుదలఉపాధి హామీ పథకం శ్రామికులకు వేతన బకాయిల చెల్లింపుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1,668 కోట్లు విడుదల చేసింది. మూణ్నాలుగు రోజుల్లో వేతన బకాయిలు శ్రామికుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి.ఈ ఏడాది మే 15 తర్వాత నుంచి శ్రామికులకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు లేఖలు రాసింది. ప్రస్తుతం విడుదల చేసిన నిధులతో ఆగస్టు 15 వరకు పెండింగ్ బకాయిలు తీరిపోతాయని అధికారులు తెలిపారు.మిగిలిన చెల్లిం పులకు మరో రూ.137 కోటు అవసరమని వివరించారు.

## ఆరోగ్యం అవగాహన కార్యక్రమాల కోసం ప్రణాళిక తయారు చేసుకోవాలి

### నరసాపురం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వాకా ప్రసాద్.

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి



ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాల కోసం ప్రణాళిక తయారు చేసుకోవాలని నరసాపురం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వకా ప్రసాద్ తెలియజేశారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోడూరు లో స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం అమలు తీరు పరిశీలనసందర్భంగా విచ్చేసిన నరసాపురం డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: వి.ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలం లో పరిశుభ్రత గురించి పారిశుద్ధ్యం, ఆరోగ్యం మరియు అవగాహన కార్యక్రమాల కోసం ప్రణాళిక తయారుచూసుకోవాలని సిబ్బంది కి తెలిపారు వర్షాకాలం దృష్ట్యా నీటి ద్వారా,దోమలద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు,సంబంధిత శాఖల భాగస్వాములు చేసి చర్యలు చేపట్టాలని వర్షపు నీటి కాలువలు,నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ప్రవహించే విధం గా చర్యలు చేపట్టడం ప్రత్యేక శుభ్రత కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించాలని దోమల పెరుగుదల నివారణ కోసం పొగ యంత్రాలు ద్వారా పిచ్చికారీ చేయడం మూలాల శుభ్రపరిచే చర్యలు చేపట్టాలి అని తెలియజేశారు.అలాగే ఇంటింటికీ వెళ్లి నీటి ద్వారా,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలి అని తెలిపారు నీటి నాణ్యత పరీక్షలు చేసి సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలి అని చెత్త ఎక్కువగా పేరుకుపోయే ప్రదేశాలను గుర్తించి శు భ్రపరచే చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బంది నీ సమన్వయపరిచి చర్యలు గైకొనలని తెలిపారు

పాఠశాలలు గ్రామాలులో విద్యార్థులు,ప్రజలు కు చేతులు శుబ్రపరిచే విధానము తెలపాలని సూచించారు.ప్రత్యేక గ్రూపు లు ను ఏర్పాటు చేసి, ఆరోగ్య, విద్య, గ్రామీణాభివృద్ధి, తాగునీటి శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో రోగులు కొరకు ఉపయోగించే వార్డులు ఉపయోగించే సూదులు బయో మెడికల్ విధానం ద్వారా బయటకు పంపించడం,పంచాయతీ వారి సహకారం తో చెత్తను ప్రతి రోజు బయటకు పంపించడం నిత్యం నీటి సరఫరా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశుభ్రత తదితర విషయాలు పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కి తగు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా డి సుప్రజ, డా శ్రీ వాసవీ, సామాజిక ఆరోగ్య అధికారి కేబికేఎస్ రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ,మీరమ్మ, పి పద్మ, పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంవ్యాప్తంగా యూరియా కొరతపై అన్నదాత పోరు పోస్టర్ రిలీజ్ కార్యక్రమం చేశారు మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు మీడియాతో మాట్లాడుతూ రేపు జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూరియా కొరతపై జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఆఫీస్ వద్ద రైతు నిరసన కార్యక్రమన్ని తెలియజేస్తూ ఆర్డీవోకి వినత పత్రం ఇచ్చే కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చింతలపూడి నియోజకవర్గ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అనుబంధ విభాగ అధ్యక్షులు మహిళా నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కర్పూరం గవరయ్య గుప్తా రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి మల్లేనిడి బాబి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులు గురజాల పార్థసారధి కుక్కల ధర్మరాజువైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనుమున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు కౌన్సిలర్లు పి పి ఎన్ చంద్రావుఉగ్గం దుర్గాప్రసాద్ నెకూరి కిషోర్ సంకు సురేష్ అమ్మ నిలయం శ్యామ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిప్పాడ వెంకన్న చిత్ర పూరి శేఖర్ వీరవెల్లి సోమేశ్వరరావు మహమ్మద్ కబీర్ కార్యదర్శులు కళ్యాణ్ వర్మ కట్టుంగ సుబ్రమణ్యం గుబ్బల అబ్బాస్ మండల నాయకులు కొప్పుల రవిచంద్ర రెడ్డి కొయ్య లీలదర్ రెడ్డి నులకని వీరాస్వామి నాయుడు వీరంకి సత్యనారాయణ ఇల్లా శ్రీనివాసరెడ్డిజంగారెడ్డిగూడెం వైసీపీ నాయకులు పెసరగంటి త్రిమూర్తులు మేక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

## పట్టించుకునే నాధుడు లేక ,రైతులే ఏర్పాటు చేసుకున్న రహదారి నిర్మాణం

ప్రజాభూమి, వేలేరుపాడు





మండలంలోని భూదేవి పేట, వసంతవాడ మధ్య రహదారి గత సంవత్సరం సంభవించిన పెద్ద వాగు వరదకు ధ్వంసం కాగా,! నాటి నుంచి నేటి వరకు సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో, రైతాంగమే సొంత ఖర్చులతో నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి ఈ రెండు గ్రామాల మధ్య వందలాది ఎకరాల సాగు భూమి ఉంది ఇదేకాక ప్రజల రవాణా సౌకర్యానికి సైతం సమీప రహదారిగా ఈ రహదారిని ఎక్కువగా వాడుతుంటారు. అయితే గత సంవత్సరం జూలై నెలలో పెద్దబాబు ప్రాజెక్టు తెగిపోయిన సమయంలో ఈ రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసం అయింది ఈ విషయం అప్పుడే అధికారులకు తెలిపినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఆ వైపే కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతూ అటుగానే ఏదో విధంగా గత సంవత్సరం వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్నారు. ఈ సంవత్సరం మరల వర్షపు వరదలకు పూర్తిగా ధ్వంసం కావడంతో అటుగా వెళ్లే పరిస్థితి లేకపోయింది. దీనితో అనునిత్యం తమ భూములు సాగు చేసుకునేందుకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు చెప్పిన ఫలితం లేదన్నది గమనించిన రైతులు, తామే సొంత ఖర్చులతో రహదారి నిర్మాణ పనులను చేపట్టటం సోమవారం కనిపించింది. అందరికీ ఎంతో అవసరమైన ఈ విధమైన రహదారులను పునరుద్ధరించకపోవడం సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటువంటి విషయాలపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భూదేవి పేట వసంతవాడ గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి..



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలను సోమవారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో అవసరమైన భవనాలు వైద్య చికిత్స పరికరాలు ఏమి అవసరమో వైద్య శాఖ అధికారాలనుండి మంత్రి కొలుసు పార్థసారథి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సిబ్బంది నియామకాలు భర్తీ చేయటంతో పాటు ప్రభుత్వం ద్వారా లేదా సిఎస్ఆర్ ద్వారా అవసరమైన అన్నిమౌలిక సౌకర్యాలను సమకూర్చేలా చర్యలు చేపడతామన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కొన్ని భవనాలను వైద్య కళాశాలకు వినియోగించుకోవడం జరుగుతున్నదని, రెండు మూడు నెలల్లో వైద్య కళాశాల భవనాలు పూర్తయితే అవికూడా యధావిధిగా తిరిగి ఆసుపత్రి వినియోగంలోకి వస్తాయన్నారు.మంత్రి వెంట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సావిత్రి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.ఎస్. రాజు, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను పంపిణీ చేస్తున్న చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

"ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ దెందులూరు ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబాలకు స్వయంగా అందజేశారు.. అన్ని విధాల వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పెదవేగి మండలం పెదకడిమి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కూచిపూడి రత్నకుమారి కి రూ.65000, ఉండవల్లి శ్రీ లక్ష్మి కి రూ. 30,028, బొప్పన ఉమ మహేశ్వరావు కి రూ . 81,900 సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు.అదేవిధంగా పెదపాడు మండలం అప్పనవీడులో నల్లమోతు సునీత కి రూ 3 లక్షలు , ఏపూరు గ్రామంలో గుడిపూడి జయలక్ష్మి రూ. 42,118 సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన చెక్కు లను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు

## ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమంలో పోస్టల్ విడుదల

### కామయ్యపాలెంలో అన్నదాత పోరు కార్యక్రమం

ప్రజాభూమి, జీలుగుమిల్లి

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర పిలుపుమేరకు జీలుగుమిల్లి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చందా ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు.జీలుగుమిల్లి మండలం కామయ్య పాలెం గ్రామంలో మాజి సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా ఈ కార్యక్రమం నిర్వ హించారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలి బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి ఏరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. పంటలు గిట్టుబాటు ధర కల్పించాలి.ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింప చేయాలి.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్,స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు , గ్రామ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు , గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు , వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మరియు మండల నాయకులు బొంతు వెంకటరావు, ఆకుల రవి, గుర్రాల సుధాకర్, కట్టురి కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 9 సెప్టెంబర్, 2025

# ఇరువురు మహిళా దొంగల అరెస్టు

## రెండు లక్షల నగదు నూట అరున్నర గ్రాముల బంగారం రికవరీ చేసిన అన్నవరం పోలీసులు.

## వివరాలు వెల్లడించిన ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



కాకినాడ జిల్లాఎస్పీ జి.బిందు మాధవ్ అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆగస్టు 13వ తేదీన కత్తిపూడి లో ఆటో లో ప్రయాణించు చున్న స్త్రీ హ్యాండ్ బ్యాగ్ నుండి దృష్టి మరల్చి దొంగిలించబడిన రెండు లక్షలు నగదు కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేసును చేదించాలని ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి పెద్దాపురం డి.ఎస్.పి శ్రీ హరి రాజు పర్యవేక్షణలో ,ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో అన్నవరం లు వారి క్రైమ్ సిబ్బంది పిసి. 336 రమణ, పిసి. 3627, శ్రీ శ్రీనివాస్, మహిళా హోం గార్డ్ అన్నపూర్ణ లను ప్రత్యేక బృందాలు గా ఏర్పాటు చేసినారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు అన్నవరం ఎస్ ఐ శ్రీహరిబాబు కి రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు కత్తిపూడి ఆర్టిసి బస్ స్టాండ్ దగ్గరలో ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద ఉన్న తొండ శాంతి అనే కాసమ్మ అనే మహిళతో మరో మహిళ అయినా ఆవుల భులక్ష్మి అనే స్త్రీలను అనుమానంతో పట్టుకొని విచారించిగా, సులభమైన పద్ధతులలో అక్రమంగా డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో వారు ఆటో లలో బస్ ల నందు ప్రయాణించు చున్న స్త్రీలు బ్యాగ్ ల నుండి దృష్టి మరల్చి నగదు, బంగారు వస్తువులను దొంగతనం చేసినట్లుగా అంగీకరించగా , వారిని మధ్యవర్తులు సమక్షం లో అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి నాలుగు కేసులు ( అన్నవరం 1 కేసు, రౌతులపూడి ఓపి పోలిస్ స్టేషన్ -1, ప్రత్తిపాడు-1, ఏలేశ్వరం -1) సంబంధించిన రెండు లక్షలు నగదు, 106 ½ గ్రాముల బంగారం వస్తువులను స్వాధీన పరుచు కొనదమయినదని ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు శనివారం తెలిపారు. ఈ కేసును చేదించిన అన్నవరం పొలిసు సిబ్బంది ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తి పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు మాట్లాడుతూ ప్రజలుకు బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు పక్కన వున్న ప్రయానణికుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు . ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిలలుకు ఫ్రీ బస్సుపదకం ద్వారా ప్రయాణం చేయు మహిళలు చాలా జాగ్రత్త గా వుండాలని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గోకవరం గ్రామంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న ఆవుల భులక్ష్మి తొండ శాంతి అనే కాశమ్మ ఈ నేరాలకు పాల్పడ్డారని సిఐ ఈ సందర్భంగా వెల్లడించారు. వివరాలుఇలాఉన్నాయి మొత్తం రెండు లక్షలు నగదు, 106 ½ గ్రాముల బంగారం రికవరీ చేశామని అయన తెలిపారు.

# ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను తీసుకొని రైతులు సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు పంపిణీ చేయటానికి సిద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను తీసుకొని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని ఎంపీపీ ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. మండలంలోని రేకపల్లిలో రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి, ములకన పల్లి సర్పంచ్ సవలం మారయ్య, పెద్దమట్ట పల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి చేతుల మీదుగా ఎరువులు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ములకనపల్లి కుందులూరు గ్రామ పంచాయతీలకు చెందిన రైతులకు యూరియాను అందించడం జరిగింది. గోదావరి వరదల కారణంగా ముల్కనపల్లి ఆర్బికె కేంద్రానికి వెళ్ళవలసినటువంటి యూరియా లోడు రహదారి లేని కారణంగా రేకపల్లిలో దించడం జరిగిందనీ, అట్టిలోడును అగ్రికల్చర్ సిబ్బంది ఆధార్ కార్డు ఆధారంగా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇక్కడి నుంచి అట్టి యూరియా కట్టలను వారి గ్రామాలకు తీసుకెళ్లడానికి రైతులు నా నా ప్రయాసలు పడ్డారనీ అన్నారు. అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్య బ్రిడ్జి పడిపోవడంతో సుమారుగా 40 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయాలకు సంబంధించి పనిముట్లు ఎరువులు తీసుకు వెళ్ళడానికి నాన్న అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే తాత్కాలంగా వంతెన నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, సిపిఎం మండల నాయకులు కారం సుందరయ్య, గుండెపూడి లక్ష్మణరావు, అగ్రికల్చర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధుని అంత్యక్రియలకు 'కృష్ణార్జున ఫౌండేషన్' ఆర్థిక సహాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూనవరం మండలం, టేకులబోరు గ్రామంలో మోట కాంతయ్య అనే 'అనాథ వృద్ధుడు" చనిపోవడం జరిగింది. ఈ విషయం టేకులబోరు గ్రామస్తులు 'కృష్ణార్జునఫౌండేషన్' అధ్యక్షుడు కాకునూరి కృష్ణార్జునరావు'కి తెలియజేయగా దహన సంస్కారాలకి 2000 రూపాయలు వారికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ అనాధ వృద్ధుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసినందుకు "కాకునూరు కృష్ణార్జునరావు ' కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వరి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా వైసిపి ముందు ఉంటుంది

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



దేశ ప్రయోజనం కోసం త్యాగం చేస్తున్న త్యాగదనులకు, వరద బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని, ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే గుండుగూడెం, ప్రత్తిపాక, రేకపల్లి, వడ్డీ గూడెం, వడ్డే గూడెం కాలనీ, రాజుపేట తదితర వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడుసార్లు వరదలు వస్తే కూటమి ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఆరోపించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో వరద బాధితులకు రెండే సార్లు నిత్యవసరాలు, బియ్యం, బరకాలు అందించిందని, కూటమి ప్రభుత్వం చేరడు బియ్యం చెంగులో పోయిలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, చిన్నమట్ట పల్లి సర్పంచ్ పిట్టా రామారావు, పిసా ఉప అధ్యక్షుడు కోటం జయరాజు, వైస్ ఎంపీపీ భవాని, గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి, రెడ్డిమళ్ళ శ్రీను, మండల కమిటీ సభ్యులు మోడెమ్ నరేష్, చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు, కాపారపు ఉమా మహేశ్వరరావు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మిధున్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసిన బుద్ధ గణేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడునియోజకవర్గం మధ్యంతర బెయిల్ పై విడుదలై ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు వచ్చిన ఎంపీ మిధున్ రెడ్డిని తమ స్వగ్రామంలో కలిసిన ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన జిల్లా వైసిపి యువజన విభాగ జనరల్ సెక్రెటరీ బుద్ధ గణేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ మిధున్ రెడ్డితో జిల్లాలో పలు అంశాలపై చర్చించారు సానుకూలంగా స్పందించారని బుద్ధ గణేష్ అన్నారు

# పుల్లయ్య కాపు కుటుంబానికి జనసేన యువనేత నాగేంద్ర పరామర్శ

ప్రజాభూమి,కాజులూరు.



బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, జనసేన యువనేత డాక్టర్ దేగల నాగేంద్ర పుల్లయ్య కాపు కుటుంబాన్ని పరామర్శించించారు. ఈసందర్భంగా గంధం పుల్లయ కాపు మృతి తమ కుటుంబాన్ని తీవ్ర దుఃఖ సాగరంలో మునగించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈమేరకు ఆయన వెంకటాయపాలెంలో గల మృతుడు గంధం పుల్లయ్య కాపు స్వగృహానికి వెళ్లివారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తన తండ్రి దేగల సత్యనారాయణ(అబ్బు)కి పుల్లయ్య కాపుకి ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ,పుల్లయ్య కాపు కుటుంబానికి ధైర్యం, మానసిక బలాన్ని అందజేయడం జరిగిందని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. మృతుడు పుల్లయ కాపు ఆత్మకు శాంతి కలగాలని నాగేంద్ర ఈసందర్భంగా కోరారు.

# వైసిపి చేపట్టిన అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన ఏలేశ్వరం టౌన్ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రైతులకు యూరియాను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యక్రమం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ బాబు శనివారం విమర్శించారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఉన్న టాక్సీ స్టాండ్ వద్ద అన్నదాత పోరు పోస్టర్లను టౌన్ వైసీపీ సిడగం వెంకటేశ్వరరావు బదిరెడ్డి గోవిందు బాబు తదితర నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎరువులు కొరత ఏర్పడిందని,రైతులకు సరిపడా పంపిణీ కావడం లేదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎరువులు కొరత లేదని,కూటమి ప్రభుత్వం రాగానే ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రశ్నించారు. జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి సామంతుల సూర్య కుమార్,జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు మాట్లాడుతూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు. అందుకని ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి సత్వరమే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడానికి ఈ నెల 9వ తేదీ వైసిపి అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో పెద్దాపురం ఆర్డివో కార్యాలయం వద్ద నిరసన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ దలే కిషోర్,కో ఆప్షన్ మెంబెర్ వాగు బలరాం,కోరాడ ప్రసాద్,జువ్విన వీర్రాజు,మాజీ కౌన్సిలర్లు వాడపల్లి శ్రీను,గొడుగు నాగేంద్ర కుమార్,నాయకులు రాచర్ల రమేష్,పేకల జాన్,దేగల చంద్రమౌళి,సిరిపురపు రాజేష్,జెడి ధనబాబు సేసెట్టి శ్రీనుచందక శేషు, పతివాడ జగదీష్,ఆకుల ఆనంద్, లోగీసు శేఖర్,దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వైయస్సార్సీపి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎండగడుతూ, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన" చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం నియోజవర్గం విఆర్ పురం మండలం రేకపల్లిలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలను మోసం చేసిందని అందుకే వారి తరపున వారి ప్రజలు గొంతుకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు పాలన తీసుకురావడం కోసం జగన్మోహన్ రెడ్డి నూతన సంస్కరణలు తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని ధ్వంసం చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారన్నారనీ, ఎలక్షన్లలో హామీలను ఇచ్చి గద్దినెక్కిన కూటమి పార్టీ ఈరోజు వాటిలో అమలు చేయడంలో కాకమ్మ కథలు చెబుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయించేందుకు శ్రద్ధ చూపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, వైస్ ఎంపీపీ, కూనవరం జడ్పిటిసి, జిల్లా బీసీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మండల యూత్ ప్రెసిడెంట్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

## పలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో 140 టన్నుల యూరియా

## ప్రత్తిపాడు వ్యవసాయ శాఖ అధికారిణి అమృత

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలంలో వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ధర్మవరం,ఏలూరు షాపుల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు చేసారు .ఎరువుల దుకాణాల్లో తనిఖీల్లో భాగంగా ధర్మవరం ఎరువుల షాపులో స్టాకులో వ్యత్యాసం ఉండడంతో 3 లక్షల రూపాయల విలువ చేసే ఎరువులని అమ్మకాలని నిలుపుదల చేయమని ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఏలూరు గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర ఎరువుల షాపులో రూ.8.15 లక్షల ఎరువుల ఈపాస్ మిషన్లో ఎరువుల వ్యత్యాసం కలిగి ఉండడంతో 6ఎ కేసును నమోదు చేయడం జరిగిందని ఏవో జోకా అమృత తెలిపారు. అలాగే ప్రత్తిపాడు మండలంలో సుమారు 80 టన్నుల యూరియా ఎరువును ఏలూరు, రాయవరం,రాచపల్లిఒమ్మంగి చింతలూరు యు.జగన్నాధపురం గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే గజ్జెనపూడి 20 టన్నులు,ఏలూరు 20 టన్నులు,ప్రత్తిపాడు మన గ్రోమోర్లో 20 టన్నుల చొప్పున ప్రైవేట్ షాపుల్లో కూడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,మండలం మొత్తంలో 140 టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి జోకా అమృత తెలియజేసారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులుఐ.గోపాల కృష్ణ,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె విజయ్ కుమార్,తహసీల్దార్ జివిఎస్ లోవరాజు,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# వై సి పి నేత ముదునూరి మురళీరాజుతో ముదునూరి ప్రసాద్ రాజు భేటీ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజుతో ఆయన నివాసంలో నరసాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ మాజీ విప్,నరసాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మురళీరాజు తండ్రి రామరాజు యొక్క ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఇటీవల జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేసారు. మురళీ కృష్ణంరాజు తండ్రి రామరాజు పై పెట్టిన కేసు గురించి అడిగి తెలిసికొని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంట ఆయన సోదరుడు ముదునూరి సీతారామరాజు ఉన్నారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్ని నివారించాలి



యు.కొత్తపల్లి ప్రజా భూమి

ఎరువులు బ్లాక్ మార్కెట్ ని నివారించాలని మండల వైసిపి అధ్యక్షుడు తెలిపారు సోమవారం కొత్తపల్లిలో అన్నదాత పోరు, రైతన్నకు బాసటగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోస్టల్ ఆవిష్కరించారు మంగళవారం కాకినాడ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులతో పాటు రైతన్నలు కూడా హాజరుకావాలని పిలుపునిచ్చారు పిఠాపురం వైసిపి ఇన్చార్జ్ వంగా గీత కాకినాడ స్వగృహం నుండి ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు

# ఆక్వా రైతులపై విధించిన పన్నులు తగ్గించాలి

యు. కొత్తపల్లి ప్రజా భూమి



ఆక్వా రైతులపై అమెరికా అధ్యక్షుడు విధించిన 50 శాతం పన్ను తగ్గించాలని సోమవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురాల అప్పారెడ్డి, రైతు సంఘం నాయకులు జి వెంకటసుబ్బరెడ్డి రొయ్యల చెరువుల రైతులను కలిసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల బ్ తేదీ గురువారం విజయవాడలో జరుగు రొయ్యల రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సధస్సులో చర్చించి అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని కావున జిల్లాలోని ఆక్వారైతులందరూ పాల్గొని సదస్సులు జయప్రదం చేయాలని కోరారుకాకినా డ జిల్లాలో సుమారు లక్ష 50 వేల ఎకరాల్లో ఆక్వా మరియు చేపల రైతులు సాగు చేస్తున్నారని అదేవిధంగా జిల్లాలో తీర ప్రాంతంలో విపరీతమైన రొయ్యల యాచరీలు మరియు రొయ్యల పరిశ్రమలుఉన్నాయని వీటి మీద ఆధారపడి వేల మంది కార్మికులు రైతులు మహిళలు జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు అంతేకాకుండా రొయ్యల రైతులకు విద్యుత్తు 1.50. పైసలకే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఎంపెడ కౌంటర్ గ్యారెంటీ ఇచ్చి ఆక్వా ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి భరోసా ఇవ్వాలని అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అన్నారు రైతులు రైతు సంఘాల ప్రతినిధులు తో చర్చించాలని వారు అన్నారు ఎక్స్పోర్ట్ ట్రేడర్లతో కౌంట్లు వారీగా ధరలు నిర్ణయించి అమలు చేయాలని ఇన్సూరెన్స్ ఒత్తింపజేయాలని వారన్నారు ఆక్వా రైతులకు నాణ్యమైన సీడు పీడు మందులు అందేలా చూడాలని వారు కోరారు ఈ సమస్యలన్నింటిపై విజయవాడలో జరిగే సదస్సులో చర్చిస్తారని కావున రైతులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారన్నారు.

# అన్నదాతల పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు యూరియా కొరత పై ధ్వజమెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు యూరియా అందించలేకపోయిన కూటమి సర్కారు తీరని విమర్శిస్తూ రేపు జరగబోయే అన్నదాతల పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పిఠాపురం వైసిపి నాయకులు గండేపల్లి బాబీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు పొట్ట కొడుతున్నాడని వ్యవసాయం అంటే అతనికి గిట్టదని,అందుకే వ్యవసాయం మాన్పించి రైతులను రోడ్లకి ఈడ్చి ఆ భూములు తక్కువ రేట్లకు కార్పొరేట్లకు అమ్ముకునేందుకు వ్యూహం పన్నుతున్నారని ప్రజలకు తినడానికి తిండి లేకుండా చేయడమే చంద్రబాబు ప్రధాన ఉద్దేశం అని మండిపడ్డారు. తక్షణమే రైతులకు యూరియా అందించి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో 40 వేల రూపాయలు అందిస్తానని కపటపు హామీ ఇచ్చి ఏడు వేల రూపాయలు మాత్రమే అందించడం దారుణమని వెంటనే మిగిలిన అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం , 9 సెప్టెంబర్, 2025

## కల్లూరు లో యూరియా పంపిణీ



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని కల్లూరు రైతు భరోసా కేంద్రంలో సోమవారం యూరియా పంపిణీ చేశారు. మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల వ్యవసాయాధికారి శ్రీలతల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ జరిగింది. ఉదయం ఆర్ బి కే లో ప్రతి రైతుకు ఒక్కో బ్యాగ్ యూరియాను పంపిణీ చేశారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా పోలీసు బందోబస్తుతో యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రెండు రోజుల్లో కొండూరు పిఎసిఎస్, లేపాక్షి, మానేపల్లి ఆర్బికేల్లో యూరియాను పంపిణీ చేస్తామన్నారు. కల్లూరు ఆర్బీకెలో 140 బస్తాల యూరియాను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీలత పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలోని గాంధీ సర్కిల్‌లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి పేట వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ రూ.2,01,116/- సోమవారం విరాళం అందించారు. ఆలయంలో శాశ్వత సభ్యత్వం కోసం ఈ విరాళం అందించినట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దేవాలయ పురోభివృద్ధికి వితరణ చేయడం పట్ల కమిటీ ప్రతినిధులు భగీరథ నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరులో యూరియా పంపిణీని ఆకస్మికతనికి చేసిన ఆర్డీవో




ప్రజాభూమి, లేపాక్షి

మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రీలతలతో యూరియా పంపిణీ పై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కల్లూరు కు వచ్చిన యూరియా స్టాక్ ను, పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. యూరియా పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా మండలంలో రెండు,మూడు రోజుల్లో కొండూరు సహకార పరపతి సంఘం, లేపాక్షి, మానేంపల్లి ఆర్.బి.కెల్లో యూరియాను పంపిణీ చేస్తున్నట్లు ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. యూరియా అవసరమైన ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు సూచించారు.

## సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున మహిళలు కదలి రావాలి

### ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఈనెల10న జరగనున్న సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం, చిగిచెర్ల రోడ్డులోని శ్రీ పద్మావతి కల్యాణమండపం నందు జరిగిన సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే ఆనందరావు తెలుగు మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలి వెళ్లి సీఎం సభను విజయవంతం చేద్దామని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. అదేవిధంగా అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తూ ముందుకు వెళుతున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ప్రతి గ్రామ, వార్డు నుండి ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్క మహిళను సీఎం సభకు తీసుకు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించాలని మహిళ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సీఎం సభకు వచ్చే ప్రతి ఒక్కరికి భోజన, తాగునీటి తదితర వసతులు పూర్తి దశలో ఏర్పాటు చేశామన్నారు. కావున పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులతో పాటు మహిళలు కూడా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ ఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను నిరసిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభ గల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్మోహరెడ్డి 14 వైద్య కళాశాలలకు శంకుస్థాపన చేశారన్నారు. రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వులు తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి... బీ-కేటగిరీ రూ.12 లక్షలకు, సీ- కేటగిరికి రూ.25 లక్షలకు విక్రయించడం వల్ల అనేకమంది పేద ప్రతిభా విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనివల్ల కేవలం నష్టపోయేది విద్యార్థులు మాత్రమే కాదని, అనేకమంది పేద వర్గాల ప్రజలు కూడా ఉచిత వైద్యానికి దూరమవుతారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, అరవింద్, కిరణ్, యశ్వంత్, గణేష్, అజయ్, హర్ష, అరవింద్, ఇర్ఫాన్, పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్' సభను విజయవంతం చేద్దాం

### సర్పంచుల సంఘం ఉమ్మడి అనంత జిల్లా అధ్యక్షులు

ప్రజాభూమి, ముదిగుబ్బ



అనంతపురం లో 10వ తేదీ బుధవారం కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' సభను విజయవంతం చేద్దామని ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ కోరారు. సోమవారం తాడిమర్రి మండలంలోని నిడిగల్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అందుతున్న సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ సభలో పాల్గొనాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంతో పాటు మరిన్ని కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నారని దీనికి సంఘీభావంగా మనమంతా సభలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి నెలలోనే పింఛన్ మొత్తాన్ని పెంచారని అనంతరం మహిళలకు ఉచిత బస్సు, మెగా డీఎస్సీ, ఉచితంగా మూడు సిలిండర్లు పథకాలను ప్రవేశపెట్టి చంద్రబాబు నాయుడు ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చారని వివరిస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు కాకర్ల చంద్రశేఖర్, చంద్ర, భాస్కర, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన మేరకు యూరియా అందించాలి

### -రెవెన్యూ కార్యాలయం ముందు సిపిఐ నిరసన-వినతిపత్రం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రైతులకు అవసరమైన మేరకు ప్రభుత్వం వెంటనే యూరియాను సఫరా చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. యూరియా కొరతను నివారించాలని కోరుతూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హిందూపురం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అధికారంలోకి రాక ముందు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యము లేదని గొప్పగా ప్రగల్బాలు పలికారని, అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కరన్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతియేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. అలాగే కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి 2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీమా రుసుం ప్రభుత్వాలే భరించి 50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10 వేలు పెన్షన్ మంజూరు చేయ్యాలన్నారు.నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాబు, చౌలురు రవికుమార్, సమీవుల్లా చాంద్ బాషా, నాగేంద్ర, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీయమనిమండల కార్యదర్శి , పెద్దయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అని గొప్ప, ప్రగల్బాలు పలికారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు ఆవిరయ్యాయి అన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని రైతుకు ధైర్యాన్ని సమకూర్చేది ఎన్నడన్నారు. ఈ కారణంగా ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నదన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాలన్నారు . ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలని జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు నిండిన రైతులు, గ్రామీణ పేదలకు నెలకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలి. అటవీ హక్కుల చట్టం 2006ను కఠినంగా అమలు చేయాలి.సహజవనరుల దోపిడీని అరికట్టాలి.నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టం రూపొందించాలని సిపిఐ పార్టీ తరుపున తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్గారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోపెద్దిరాజు, పెద్దన్న, ఓబులపతి, సూరి, సోమశేఖర్ నాయుడు, ,నారాయణ, నారాయణ, రాజా, జయమ్మ, నాగలింగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో అన్నదాత పోరు పోస్టర్లు విడుదల

### 9న పెనుకొండ అన్నదాత పోరుకు తరలిరావాలని పిలుపు

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నిసార్ అహమ్మద్, మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు పుష్కలంగా ఎరువులను రైతు భరోసా కేంద్రాల్లో సరఫరా చేసే వారన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ పాలనలో రైతులకు తీవ్రమైన ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు వెన్ను దన్నుగా నిలిచిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా వై కాపా ఎప్పుడూ రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. అందులో భాగంగానే ఈనెల తొమ్మిదిన పెనుకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, రవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, మాధవ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, శ్యాం ప్రసాద్ రెడ్డి, డీలర్ నరస, తిప్పన్న, చరణ్ రెడ్డి, చోళ సముద్రం వైస్ సర్పంచ్ చంద్ర, రామకృష్ణారెడ్డి, నరసింహులు,బాబు రెడ్డి, నాగిరెడ్డి, సిరి వరం రవికుమార్, అన్సార్,ఇర్ఫాన్ లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రయోగ నమూనాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి -ఇన్స్పైర్ సమీక్షా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రయోగ నమూనాలు సమాజం కోసం ఉపయోగపడే విధంగా తయారు చేయించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప సూచించారు. సోమవారం స్థానిక చిన్మయ విద్యాలయలో పెనుకొండ డివిజనల్ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ పై శిక్షణ, సైన్స్, గణిత ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ కు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, సమస్యలను ఎలా సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను గైడ్ చేసి పంపించే ప్రాజెక్ట్ (ప్రయోగ నమూనా) వినూత్నంగా ఉండాలని సూచించారు. దీనికి తోడు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నమూనాలు, ఉన్నత పాఠశాల నుండి 5, ఇంటర్మీడియట్ నుండి 3 నమూనాలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, తనూజ్ కుమార్, మనోజ్ కుమార్, సచింద్ర, చిన్మయ విద్యాలయ కరస్పాండెంట్ భీమరాజ్, ప్రధానోపాధ్యాయురాలు సరళ, జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రియాజ్ తోపాటు డివిజన్ లోని గణిత, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో పర్యటించిన సామాజిక తనిఖీ బృందం

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం చెర్లో పల్లి గ్రామపంచాయతీ, నందు సామాజిక తనిఖీ సంస్థ డైరెక్టర్ గారిసూచనలు మేరకు ఎంపీడీవో. అలివేలమ్మ, ఏపీ డి పుల్లారెడ్డి, ఏపీవో తులసి ప్రసాద్ సహకారం తో సామజిక తనిఖీ బృందం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ బృందం ఎస్ఆర్పి లక్ష్మి నారాయణ మరియు బి. కన్నా రెడ్డి మాట్లాడు తూ గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వేతన దారుల యొక్క హక్కులు గురించి సౌకర్యాల గురించి రాజీలేని అంశాల గురించి మరియు వేతన రేటు గురించి ఎంపిక చేయబడిన పనుల గురించి పనుల ప్రాముఖ్యత గురించి ర్యాలీల ద్వారా పి ఆర్ ఏ మ్యాపింగ్ ద్వారా వాటి గురించి వివరించడం జరిగింది ఐ ఈ సి సోషల్ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పూర్తిచేసుకునే ప్రతి ఒక్క కుటుంబం రోజువారి వేతనము 307 రూపాయలు పొందేటట్టు చేయడం తద్వారా వేతనదారుల జీవనోపాధి పెంచడం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జి ఆర్ బ్రహ్మయ్య రాష్ట్ర బీసీ సెక్రటరీ, పి. శ్రీనివాసులు సర్పంచ్ ఏ. పక్కృబి ఎంపీటీసీ.%చీ%. లక్ష్మీనారాయణమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ నాయుడు, హరినాథ్ టి ఏ, రామాంజనేయులు డిఆర్పిఎస్ రవికుమార్, శివ ప్రసాద్ , మల్లికార్జున ,డి. మల్లికార్జున సుబ్రహ్మణ్యం రవీంద్ర గంగప్ప , చిన్న సుబ్బారాయుడు మరియు గ్రామస్తులు సచివాలయం సిబ్బంది ఈసీ పాల్గొనడం జరిగింది.

## కంది కాపుల పంచాయతీ కార్యదర్శికి పదోన్నతి

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని కందికాపుల గ్రామంలో గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వసుంధర పదోన్నతి పొందారు. పదోన్నతిపై తాడిపత్రి మండలం దిగువపల్లి పంచాయతీకి గ్రేట్ 3 పంచాయతీ కార్యదర్శి గా బదిలీ కావడంతో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. కంది కాపుల గ్రామ సర్పంచ్ శివరామయ్య ఆమెకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఆమెను సత్కరించారు. పంచాయతీ అభివృద్ధి కోసం వసుంధర చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.



## మొక్కజొన్న ఈ క్రాప్ బుకింగ్ ను పరిశీలించిన ఆర్డీవో

ప్రజాభూమి, లేపాక్షి

మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఈ క్రాప్ బుకింగ్ ను పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు. 173-5 సర్వే నంబర్ లో మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో ఆనంద్ కుమార్, లేపాక్షి తహసిల్దారు సౌజన్య లక్ష్మి ఈ క్రాప్ బుకింగ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, రైతు పండించిన ప్రతి పంటకు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేయకపోతే రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు వర్తించమన్నారు. రైతులు కూడా ఆర్బికే అధికారుల సమన్వయంతో ఈ క్రాప్ బుకింగ్ ను చేయించుకోవాలని సూచించారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం , 9 సెప్టెంబర్, 2025


## సిఐ సీతారామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి డెలిగెట్ వేలూరు శ్రీనివాస రెడ్డి,

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ సీతారామిరెడ్డి ని సోమవారం కాంగ్రెస్,పిసిసి డెలిగెట్ వేలూరు శ్రీనివాస రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బాలంసుబ్బరాయుడు, పట్టణ నాయకులు షేక్ .ఇమామ్ భాష లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశాల్వతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల కు ఆటంకాలు కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకొని అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపి ప్రజలకు న్యాయం, జరిగేలా చర్యలు తీసుకో వాలని సిఐ సీతారామిరెడ్డి,ని కోరగా ఆయన తక్షణమే స్పందించి ప్రజలందరికీ సమాన న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారని వారు తెలిపారు.

## శివాలయంలో శివునికి విశేష పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం లో మిట్టమల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజాము న నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభి షేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనామావళి, భస్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్ట మల్లే శ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించు కొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఆలయ నిర్వాహ కులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెం ట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## వానరుడికి ఆలయం



ప్రజాభూమి, పులివెందుల

నల్లగొండ వారి పల్లెలో ఈ నెల 7వ తేదీ కుక్కల దాడిలో మరణించిన వానరుడిని(కోతి) కి ఆలయా న్ని నిర్మించేందుకు గ్రామ ప్రజలు నిర్ణయించారు. కుక్కల దాడిలో మృతి చెందిన వానరుడిని గ్రామ ప్రజలు హైవే దారిలో అంత్యక్రియలు నిర్వహించా రు. ఆ గ్రామ ప్రజల పెద్దల నిర్ణయం ప్రకారం అక్కడ వానరడికి నేడు సమాధి కట్టించి, ఆంజనేయ స్వామి విగ్రహం కూడా నిర్మించి గ్రామ ప్రజలు దాతల సహాయంతో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం సరికాదు

### మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం సరికాదని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ 2019, 2024లో దాదాపు 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకుని వస్తే ప్రస్తుత ప్రభుత్వం వీటిని ప్రైవేట్ గా మార్చేందుకు జీవో తీసుకుని రావడం బాధాకరమని పేర్కొన్నారు. అందువలన ప్రైవేటు వ్యక్తులు లాభం పొందుతారు కానీ సామాన్య ప్రజానీకానికి ఉపయోగం లేదన్నారు. గతంలో కూడా 1999 మరియు 2024 చంద్రబాబు ప్రభుత్వం ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలు వస్తే 16 కాలేజీలను ప్రైవేటుపరం చేసి కేవలం కొక్కటే ప్రభుత్వ కాలేజీ కేటాయించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా కూటమి ప్రభుత్వం మరోసారి ఆలోచించి నిర్ణయం మార్చుకోవాలని తెలియజేశారు

## ప్రభుత్వ ఆసుపత్రిని బద్వేలు సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడపజిల్లాకాశినాయనమండలంలో ని నరసాపురం గ్రామంలో ఇటీవల అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యంతో మాబుపీరా అనే యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాలా ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యంతో యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆమెకు తెలిపారు. అనంతరం ఆమె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. అక్కడి వైద్యురాలితో యువకుడి మృతి గురించి ఆరాతీశారు. జిల్లా వైద్యాధికారికి అక్కడి నుండే ఫోన్ చేసి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించే ప్రతి ఒక్క అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి సమయంలో ఒక నర్సు, వాచ్మెన్ ను నియమించాలని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.



## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరఫి దినోత్సవ వేడుకలు

### – ఆధునిక వైద్య వృత్తిలో ఫిజియోథెరఫి కీలక పాత్ర
### – ఫిజియోథెరఫి వైద్యులు యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



ఆధునిక వైద్య వృత్తిలో ఫిజియోథెరఫి వైద్యం కీలక పాత్ర పోషిస్తుందని ఫిజియోథెరఫి వైద్యులు యోగీశ్వర బాబు తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరఫి దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్డు నందు గల శ్రీ హరి ఫిజియోథెరఫి వైద్యశాలలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఫిజియోథెరఫి వైద్యం గురించి అవగాహన కల్పిస్తూ వారికి ఫిజియోథెరఫి వైద్య సేవలు అందించారు. అనంతరం ఫిజియోథెరఫి డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వేంపల్లి, చక్రాయపేట మండలాల ప్రజలకు ఫిజియోథెరఫి ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. గాయాలైన క్రీడాకారులకు, దివ్యాంగులకు, పక్షవాతానికి, మోకాళ్ల నొప్పులకు, మెడ నొప్పులకు, తిమ్మిర్లు, మూతి వంకర, దీర్ఘకాలిక నొప్పులకు ఎటువంటి ఇంజక్షన్ లు గానీ, మందులు గానీ లేకుండా ఫిజియోథెరఫి వైద్యం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అలాగే సమయానికి సరైన ఫిజియోథెరఫీ చికిత్స తీసుకుంటే శస్త్రచికిత్స అవసరం లేకుండా చాలామంది రోగులు కోలుకుంటారని ఆయన వివరించారు. ఫిజియోథెరఫీ ద్వారా శరీరానికి మళ్ళీ శక్తి, కదలిక, ఉత్సాహం వస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఆధునిక యాంత్రిక జీవన విధానంలో చాలా మంది కండరాల నొప్పులు, మోకాళ్ల సమస్యలు, నడుం నొప్పులు, మెడ నొప్పులు, అలాగే శరీర కదలికల లోపాలతో బాధపడుతున్నారు. ఇలాంటి సమస్యలకి మందులు లేదా ఇంజక్షన్లు తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇస్తాయి. కానీ ఫిజియోథెరఫీ మాత్రం మూల కారణాన్ని గుర్తించి శరీరానికి సహజమైన కదలికలను తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. శారీరక నొప్పులు తగ్గడంతో పాటు మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుందన్నారు. వ్యాయామాల వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, మెదడుకు చురుకుదనం వస్తుంది. రోగికి ఆత్మవిశ్వాసం పెరిగి, స్వయంగా తన పనులు చేసుకునే శక్తి వస్తుందని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రజలకు విశిష్ట సేవలు అందించినట్లు తెలిపారు. వైద్యశాలకు రాలేనటువంటి రోగులకు ఇంటి వద్దనే చికిత్స చేస్తానని తెలిపారు. రోగులు ఫిజియోథెరఫి సమాచారం కొరకు 9849804120 నంబర్ ను సంప్రదిస్తే ఫిజియోథెరఫి వైద్యం పై అవగాహన, సూచనలు అందిస్తానని ఫిజియోథెరఫి వైద్యులు యోగీశ్వర బాబు తెలిపారు.

## మోసం చేస్తూ దళారులు ముంచేస్తున్నారు

### దళారులపై మండిపడ్డ చీని రైతన్నలు – రంగప్రవేశం చేసిన సిఐ సీతారామిరెడ్డి
### యధావిధిగా వేలంపాట కొనసాగింపు –11వ తేదీ నుండి మండీలు మూత వేయాలి రైతన్నలు





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డులో చీని రైతులు మండి దళారులపై మండిపడ్డారు. మేముపండించిన పంటకు గిట్టుబాటు ధర మీరు నిర్ణయించడం ఏమిటని ఇతర రాష్ట్రాలలో టన్ను 25 వేల రూపాయలు ఉంటే మీరు ఫస్ట్ క్వాలిటీ 14000, 12000 పెట్టడం ఏమిటని దళారులపై రైతన్నలు మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారస్తులు వస్తే వారిని మార్కెట్ కు రానివ్వ కుండా వారితో మీరు కుమ్మక్కై రైతన్నలను ముంచేస్తున్నారని మండే దళారులపై వారి మండపడ్డారు. ఢిల్లీ ,చెన్నై, బొంబాయి, లలో టన్ను 25 వేల రూపాయలు ఉంటే ఇక్కడ ఎందుకు ఇంత తక్కువ రేటుతో తీసుకుంటున్నారని వారిపై మండిపడ్డారు. ఈ విషయం పెద్దది కావడంతో అర్బన్ సీఐ సీతారామి రెడ్డి రంగ ప్రవేశం చేసి దళారులకు రైతులకు నచ్చజెప్పి వేలంపాటను యధావిధిగా కొనసాగింపజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు చీని గిట్టుబాటు ధర లేకుండా కొనుగోలు చేస్తే 11వ తేదీ నుండి మార్కెట్ యార్డులో మండిలన్నీ మూసివేసేయాల న్నారు. రైతులు ఎవరు కూడా మార్కెట్ యార్డ్ లోకి చీని కాయలు తీసుకురావద్దన్నారు. తోటల వద్దనే వ్యాపారస్తులకు అమ్మితే బయట నుండి వచ్చే వ్యాపారస్తులు న్యాయమైన ధరలకు కొనుగోలు చేస్తారన్నారు. మార్కెట్ యార్డ్ లోకి తెస్తే దళారుల చేతుల్లో మోసపోవలసిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. 11వ తేదీ ప్రతి ఒక్కరూ పులివెందుల మార్కెట్ యార్డు చీని మండీల వద్దకు రైతన్నలు చేరుకోవాలని అన్నారు. దళారులు చేస్తున్న మోసాలను నాయకులు ,అధికారులు మనకు న్యాయం చేస్తే యధావిధిగా కొనసాగిస్తామని లేదంటే మండిలే మూత వేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. రైతులను ఇంత మోసం చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహ రిస్తున్నారు. గతంలో ఈ విధంగానే దళారులు చేస్తే నాయకులు వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. కానీ దళారులు మళ్లీ యధావిధిగా వారికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. అధికారులు, నాయకు లు వచ్చి బయట నుండి వచ్చే వ్యాపారస్తులను ఇక్కడికి వచ్చే విధంగా సినీ కాయలు కొనుగోలు చేసే విధంగా చూడాలన్నారు. పులివెందులలో ఉండే దళారులకైతే చీనీ కాయలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుంటే రైతులకు అప్పుల మిగులుతాయి అన్నారు. పై మార్కెట్లో రేటు లేకపోతే మేము కూడా అడగమని, పై మార్కెట్లో టన్ను 25000 ఉంటే ఈడ 14 వేల రూపాయలు కొనుగోలు చేయడమేమిటని రైతన్నలు ఎంత నష్టపోతున్నారో ఒకసారి అధికారులు నాయకులు గమనించాలని వారు అన్నారు. ఈ దళారీ వ్యవస్థను తీసివేసి వ్యాపారస్తులను డైరెక్ట్ గా కొనుగోలు చేస్తే రైతన్నకు మేలు జరుగుతుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి రైతన్నలకు న్యాయం చేయాలని వారు కోరారు.

## అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యం


ప్రజాభూమి పోరుమామిళ్ల :



దేశ ప్రజలందరూ విద్యా వంతులైనప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మరియు ఎంఈఓ లు పి.ఎం.ప్రేమ సాగర్,ఎస్.మస్తాన్ లి లు పేర్కొన్నారుసోమవారం దూలంవారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు ఎన్.శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి నిరక్షరాస్యత పెద్ద అవరోధంగా తయారైందని,అందరూ అక్షరాస్యులుగా తయారై సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఒక కుటుంబంలోని సభ్యులందరూ విద్యావంతులైతే ఆ కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తున్నప్పటికీ నేటి కాలంలో కూడా మధ్యలో చదువు మానేస్తున్న వారి సంఖ్య పెరగడం సమాజానికి మంచిది కాదన్నారు. తల్లిదండ్రులందరూ విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తెరిగి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారి భవిష్యత్తు బంగారు మయమవుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించడంతోపాటు మొక్కలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెల్లపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.ఎన్.వి.ప్రసాదరెడ్డి,ఎస్టియు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్ మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిడ్డతో పాటు తల్లికీ చదువు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం రోజున రెడ్డికొట్టాల ఎస్టీ కాలనీలోని ప్రాథమక పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి రాధిక ఒక సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఇల్లాలి చదువే ఇంటికి వెలుగు అన్న నానుడిని నిజం చేయాలనే తపనతో తన దగ్గర చదువుకునే విద్యార్థుల తల్లులకు అక్షరజ్ఞానం కలిగిస్తే అది వారితో పాటూ వారి పిల్లల విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు. అందుకే ప్రతిరోజు పాఠశాల పనిగంటల అనంతరం ఒక గంటపాటు వారికి చదువు చెప్పాలనే సంకల్పం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. నిరక్షరాస్యులయిన పదిమంది మహిళలను ఎంపిక చేసుకుని వారికి పలకలు,బలపాలు పంపిణీ చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నెమళ్లదిన్నె రాధిక మహిళల చదువుకు శ్రీకారం చుట్టడంపై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, ఎస్టీయూ నాయకులు రవీంద్రబాబు, ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాధికను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### అన్నదాతను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యం

ప్రజాభూమి, పులివెందుల



ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని, అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యమని పులివెందుల వైకాపా నాయకుడు వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎరువుల బ్లాక్ మార్కెటును నిరసిస్తూ అన్నదాతకు అండగా నిలిచేందుకు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి,పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వై ఎస్ మనోహర్ రెడ్డి తొండూరు మండల ఇంచార్జ్ వై ఎస్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కు మద్దతు తెలుపు తూ పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్దనుండి ఎనిమిది గంటల 30 నిమిషాలకు నిర్వహించే ర్యాలీ లో అన్నదాతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని, ఎరువుల కొరతతో రైతులు వరి, ఇతర పంటలు పండించకుం డా పాడి పరిశ్రమపై దృష్టి సాధిస్తున్నారని, ఎరువు ల బ్లాక్ మార్కెట్ను నియంత్రించి, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## దేవాలయ భూముల ఆక్రమణదారులపై కేసులు

### ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి.రమణ

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల మండలంలో కోమన్నూతల, పెద్దకుడాల, పార్లపల్లె ,ఇప్పట్ల , వెలిదండ్ల, తాతరెడ్డి పల్లె, లోపట్నూతల గ్రామాలలో దేవాలయ భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పులివెందుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి.రమణ వెల్లడించారు. లింగాల మండల తాసిల్దార్ కేఈశ్వరయ్యకు వివరాలతో కూడిన వింత పత్రం గ్రీవెన్స్ సెల్ లో సోమవారం అందజేశా రు . అనంతరం డిప్యూటీ తాసిల్దార్ నరేందర్ తో వీఆర్ఏలు గంగాధర రెడ్డి,మనోజ్ లతో చర్చించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలో కోమన్ నూతన గ్రామంలో 80 ఎకరా లు ,అలాగే పెద్ద కుడాల,పార్నపల్లి, మురారిచింతల , వెలిదండ్ల ,లోపట్నూతల గ్రామాల్లో కూడా భూములను ఆక్రమించారని ఆయన తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ,జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు అన్యాక్రాంతమైన భూములను గుర్తించి ఆన్లైన్లో నమోదుచేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## మండలంలో రూ.5.14 కోట్లు విలువైన సిసి రోడ్లు

### అభివృద్ధికి భరోసా తెలుగుదేశమే - జగన్మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట మండలం అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది. రూ.5.14 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ పనులు రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సహకారంతో ప్రారంభమయ్యాయి గంగపేరూరు పంచాయతీ పరిధిలోని చిన్నకొత్తపల్లిలో రోడ్ల పనులకు మామిడి శశికళ, కొత్తపల్లి మహాలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, చెరువు చైర్మన్ కట్ట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, "ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్లు ఇప్పుడు వచ్చాయి. ఇది జగన్మోహన్ రాజు గారి కృషి వల్లే సాధ్యమైంది" అని తెలిపారు జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం జగన్మోహన్ రాజు నేతృత్వంలో మండల అభివృద్ధి వేగం పుంజుకుంది. సిసి రోడ్లతో పాటు తాగునీటి వసతి, విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి అభివృద్ధి అంటే మాటలకాదు %-% చేతల్లో చూపించేది తెలుగుదేశమే" అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు

## యూరియా దోపిడీ అరికట్టాలి : సీపీఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రంలో యూరియా కొరత తీర్చా లని, ఎరువుల కేటాయింపులో రైతు సేవాకేంద్రాలు, ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి. రవి కుమార్, సహాయ కార్యదర్శి కేశవలు డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పార్టీ నేతలు యూరియా కొరతను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం యూరియా సమస్య తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం మాత్రం యూరియా నిలవలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ రైతు లకు అందంటం లేదన్నారు. కేంద్ర నుంచి వచ్చిన యూరియాను 80 శాతం ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారన్నారు. 20 శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారు. ఈ యూరియాను స్థానిక కూటమి నాయకులు అవసరానికి మించి తీసుకుపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రవేట్ ఫెర్టిలైజర్ షాప్ల వారు ఒక బస్తా యూరియా (45 కేజీలు) 266 రూపాయల కు అమ్మాలసి ఉండగా బ్లాక్ మార్కెట్లో300 నుంచి 400 వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.



# ప్రజాభూమి

తూర్పుగోదావరి 8

మంగళవారం , 9 సెప్టెంబర్, 2025


## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - మండలంలోని ఈతకోటలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో కొడమంచిలి శేఖర్, కొల్లి సత్యవతి గృహాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. తహసీల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం త్వరితగతిన అందించాలని ఆదేశించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

### బాధితులను పరామర్శించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకుని కొంతమంది ఆకతాయిలు చేసిన అల్లర్లలో రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన మానే వెంకట ఐశ్వర్య అనే 8 సంవత్సరాల పాపకు భుజానికి ఫ్రాక్చర్ జరిగింది. కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఈతకోటలోని ఐశ్వర్య తన ఇంటికి వచ్చేసారు. విషయం తెలుసుకొని ఆ పాప ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం అదే దాడిలో గాయపడిన మట్ట సుబ్బలక్ష్మి, మట్ట సూర్యనారాయణ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదం పాలైన వ్యక్తిని చూసి చలించి పోయిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన వాహనంలో కొత్తపేట నుండి పలివెల వెళ్తూ ఉండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదనికి గురైన వ్యక్తిని చూసి చలించి పోయారు...వెంటనే తన కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. క్షతగాత్రునికి దైర్యంగా ఉండమని చెప్పి, సత్వరమే మెరుగైన వైద్యం అందించాలని కొత్తపేట ప్రభుత్వాసుపత్రి వైద్యులను ఆదేశించారు. అవసరమైతే వెంటనే రాజమహేంద్రవరం తరలించాలని మెరుగైన వైద్యం క్షతగాత్రునికి అందేలా చూడాలని సూచించారు. ప్రమాద సంఘటన ఎమ్మెల్యే బండారును కలిచి వేసింది.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన చిర్ల



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో కొడమంచిలి శేఖర్ అత్తయ్య కొల్లి సత్యవతి కి చెందిన ఇల్లు ఆదివారం అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటన తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, 5000 రూపాయలు నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యూరియా అంశంలో వైసిపి జిమ్మిక్కులు

### కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదు.

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - వైసీపీ నాయకులు తమ రాజకీయ మనుగడ కోసం అన్నదాత పోరు అంటూ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాటు రైతుల కోసం ఏ మాత్రం ఆలోచించకుండా పాలన చేసిన జగన్ ఇప్పుడు అన్నదాత పోరు అంటూ మొసలి కన్నీరు కార్చడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. రైతుల దెబ్బకే వైసిపి గత ఎన్నికల్లో 11సీట్లకు పరిమితం అయ్యిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20వేలు రైతులకు అందిస్తుందన్నారు. ఏ పంట కైనా ధరలు లేకపోతే వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగి ధరల స్థిరీకరణ చేసి రైతుల్ని ఆదుకుంటుందన్నారు. మీ హయాంలో కనీసం ఒక్క రైతు కన్నా ఒక తార్పాలిన్ అయినా ఇచ్చారా? ఒక డ్రిప్ ఇరిగేషన్ పథకం అయినా ఇచ్చారా? అని వైసిపి నాయకులను ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో యూరియా కోసం రైతులు లైన్లో నిలబడి నానాపాట్లు పడ్డారని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదని తెలిపారు.3200 బస్తాలు, సుమారు 144 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. వానపల్లి, నర్సిపూడి సొసైటీలకు మరింత యూరియా రాబోతుందని చెప్పారు. నిరంతర సరఫరా జరగనుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఇప్పటికే వైసీపీ నాయకులు రాజకీయంగా పతనమయ్యారని ఇంకా లేనిపోని జిమ్మిక్కులతో ప్రజల్లోకి వెళ్లాలని చూస్తే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి దాపురిస్తుందని ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులు నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజం ఉపాధ్యాయులతోనే సాధ్యం

### సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుచరనీయం

### మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం



ప్రజాభూమి, రామచంద్రపురం.

విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పాలని, అప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం మండల పరిషత్ అధికారి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన గురుపూజోత్సవం వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్మరిస్తూ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5 న టీచర్స్ డే నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకున్నామని వెల్లడించారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువులను తన చేతుల మీదుగా సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నాఅన్నారు. ఎంపీపీ అంబటి భవాని మాట్లాడుతూ సమాజంలోని అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానాన్ని అందించేది గురువులని వారిని గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, నాగేశ్వరిలు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి భవితవ్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు గురువులు కృషి చేయాలన్నారు. ఎస్ కె పి పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాయుడు మాస్టర్ మాట్లాడుతూ ఒక సాధారణ ఉపాధ్యాయుడుగా పనిచేసిన తనకు ఉన్నతమైన ఎస్ కే పి పి ట్రస్ట్ బోర్డు చైర్మన్గా అవకాశం కల్పించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ లోకం పట్ల మంత్రి సుభాష్ కు అపారమైన గౌరవం ఉందని ఉదహరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, గౌరీ శంకర్, వాడ్రేవు సాయి ప్రసాద్, విత్తనాల వెంకటరమణ, చందమామ వాసు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పలివెల శ్రీ ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారిని సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ప్రతి సోమవారం ఆలయం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఏడాది గడవడంతో వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అన్నదానం అఖండ పుణ్యఫలమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అన్నదాన కమిటీని అభినందించారు. ఆలయ సాంప్రదాయాలతో దేవస్థానం అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వాచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మంత్రి సుభాష్ కు సాంబశివరావు దంపతులు కృతజ్ఞతలు.



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన పెంకె అన్నపూర్ణ దంపతులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణ ను రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ అన్నపూర్ణకు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆనంతరం సాంబశివరావు దంపతులకు దుశ్శాలువి కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అందజేసి సత్కరించారు అనంతరం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ను కూడా గౌరవార్ధం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లకు వీరు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

### 108 అంబులెన్స్ ని ప్రారంభించిన మంత్రి సుభాష్.

### త్వరలో డయాలసిస్, ఫిజియోథెరఫీ యూనిట్లు ప్రారంభం.

### ందుబాటులో 28 రకాల అత్యవసర ఔషధాలు.



ప్రజాభూమి,రామచంద్రపురం.


రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య పరిరక్షణ వసతుల కల్పన కొరకు విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలి పారు. సోమవారం



స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు సుమారు 40 లక్షల అంచనా వ్యయంతో కేటాయించిన అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబు లెన్స్ ను మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 25 లక్షల వరకు వైద్య సేవలు ఉచి తంగా అందజేస్తుందన్నారు. ఈవాహనంలో అడ్వాన్సు డ్ లైఫ్ సపోర్ట్ తో ఒకేసారి ముగ్గురు రోగులను తరలిం చేందుకు వీలు ఉందన్నారు. ఈ వాహనంలో 28 రకాల అత్యవసర ఔషధాలు అం దుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చి దిద్దే క్రమంలో ఆరోగ్య పరిరక్షణకై అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తోందన్నారు. త్వరలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు కిడ్నీ రోగుల నిమిత్తం డయాలసిస్ యూనిట్, ఫిజియోథెరపీ యూనిట్లు కేటాయించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు .నేటి పోటీ ఒత్తిడి ప్రపంచంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఆరోగ్య వసతులు ఉండాలని ముందుచూపు సంకల్పంతో ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణకై పెద్ద పీటను వేసిందన్నారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఆయన వార్డులను సందర్శించి రోగుల ఆరోగ్య స్థితిగతులను అందుతున్న వైద్య సేవలను అడిగి తెలు సుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి రోగులు త్వరగా కోలుకునే విధంగా సత్వర వైద్య సేవలను అందించాలనీ ఈసందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అవినాష్ మార్కెటింగ్ చైర్ పర్సన్ అక్కల రిష్వత్ రాయ్, కూటమి పార్టీకి చెందిన పలువురు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు ఎక్కువయ్యాయి

### నరసాపురం నియోజకవర్గం మాలల ఐక్యవేదిక అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్.



నర్సాపురం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని,మరీ ముఖ్యంగా మాలలును లక్ష్యంగా ఎంచుకుని ఈ దాడులు జరుపుతున్నారని నర్సాపురం నియోజకవర్గ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా కాకిలేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మాలలంటే కేవలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలేనని భ్రమలో ఉండి కూటమి ముఖ్య నాయకులు మొదలుకుని గ్రామాల్లోని కార్యకర్తలు కూడా ముఖ్య నాయకుల ఆదేశాల మేరకు మాలలపై యదేచ్ఛగా దాడులు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్యనే జరిగిన దాడులలో భాగంగా శుక్రవారం కైకలూరులో దళితులు పైదాడిని,అదే విధంగా ఉండి మండలం చిన్న పేటలోని దళితులు పై దాడిని, కైకులూరు ఎస్సీ స్మశానవాటికను డంపింగ్ యార్డ్ గా చేయడాన్ని చూపిస్తూ ఈ దాడులను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసు వారు వెంటనే స్పందించి దళితులపై ఎవరైతే దాడులకు పాల్పడుతున్నారో అటువంటి వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం రాసుకున్న రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తుందని ఎక్కడ చూసినా దళితులపై దాడులు, దళితులు ఇల్ల తొలగించడం, దళితులపై కేసులు పెట్టడం వంటి అఘాయిత్యాలకు పాల్పడి వేధిస్తున్నారని దుయ్యబట్టారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే ఇలాంటి దారుణమైన సంఘటనలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దళితులపై ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు గడిచిన ఇప్పటివరకు దళితులకు స్వాతంత్రం రాలేదని,అదేవిధంగా దళితులంటే కొంతమంది అగ్ర కులలాకు చెందినవారు ఇంకా అంటరానివారుగా చూస్తున్నారని దీని న్యాయస్థానాలు జోక్యం చేసుకొని ఇటువంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం దళితులుపై జరుగుతన్న దాడులు అరికట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము అని హెచ్చరిస్తున్నామన్నారు.

## మురళీకృష్ణంరాజు,తండ్రి రామరాజు పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసు

### రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయసరిత

పాలకొల్లు ప్రజాభూమి ప్రతినిధి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు,తండ్రి ముదునూరి రామరాజు పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని, రాష్ట్ర వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా వైసీపీ మహిళా విభాగం ఇన్చార్జ్ కర్రా జయసరిత ఆరోపించారు.ఆదివారం ఆమె పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల గోపి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జోకాడ ఉమామహేశ్వరరావు,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీర మల్లికార్జునుడు,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు మామిడిశెట్టి చిట్టిబాబు తో కలిసి కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ధర్మవరం గ్రామంలో నర్సాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు స్వగృహంలో ముదునూరి మురళీకృష్ణంరాజు,ముదునూరి రామరాజును మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో కొనసాగిస్తుందని ఏదైనా ప్రశ్నిస్తే చాలు ప్రశ్నించిన వారిపై అనేక అక్రమ కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ముదునూరి



మురళీకృష్ణంరాజు వైఎస్ఆర్సిపి కీలక బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందుకే ఆయనపై కక్ష కట్టి ఆయన్ను ఏమీ చేయలేక ఆయన తండ్రి వృద్ధుడు 86 సంవత్సరాల రామరాజు చెప్పటానికి కూడా సిగ్గుపడేటటువంటి అక్రమ కేసు బనాయించారని ఈ కేసును విన్నటువంటి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అంతెందుకు రామరాజును అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసు వారు కూడా ఆశ్చర్యపోయి కనీసం నడవడానికి లేవడానికి కూడా ఓపిక లేకుండా ఉన్నటువంటి రామరాజు ఇలాంటి అఘాయిత్యానికి ఎలా పాల్పడ్డారని ఒకెంత వారు కూడా ఆశ్చర్య పోయారని తెలిసిందని తెలియజేశారు.ఇకనైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో నిమగ్నమై పరిపాలన సాగించాలని, లేదంటే ఇలాంటి కక్ష సాధింపు చర్యలలో భాగంగా అక్రమ కేసులు బనాయించి వైఎస్ఆర్సిపి నాయకులు వేధిస్తాము అంటే 2029 లో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చట్టపరమైన చర్యలు వైయస్సార్సీపి పార్టీని తరపున మేము కూడా తీసుకుంటామని హెచ్చరించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి :

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.

ప్రజా భూమి,తిరుపతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదురా ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు



ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. అనతరం విబిన్న ప్రతిభావంతుల హిజ్రా మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ,తిరుపతి వారు సుమారు (50,000) యాభై వేలు రూపాయలు విలువ గల మూడు చక్రముల సైకిల్– 3, వీల్ చైర్ –1, చంక కర్రలు 1 జత ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విబిన్న ప్రతిభావంతుల హిజ్రా మరియు వయోవృద్ధుల పీజిఆర్ఎస్ నందు అర్జీలను సమర్పించిన ట్రై సైకిల్ , వీల్ చైర్ కావాలని కలెక్టర్ వారిని కోరగా కలెక్టర్ గారు స్పందిస్తూ తక్షణమే వారికీ ట్రై సైకిల్స్ , వీల్ చైర్ అందించాలని సంబందిత విబిన్న ప్రతిభావంతుల హిజ్రా మరియు వయోవృద్దుల అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జి . శ్రీదేవి , డి. రాజమ్మ, ఏ. మునికృష్ణ రెడ్డి, ముగ్గరికి మూడు చక్రముల సైకిల్స్ , టి సుచింద్ర కు ట్రై సైకిల్ , మురళి కి చంక కర్రలను విబిన్న ప్రతిభావంతుల హిజ్రా మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్,జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ వారిచే ఇవ్వడం జరిగినది.

# ఎరువులు షాపుల పైన విజిలెన్స్ దాడులు

## 41.70 టన్నులు ఎరువులు నిలుపుదల

## మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ శూన్యం

ప్రజాభూమి, కామవరపుకోట

రాష్ట్రవ్యాప్తంగా ఎరువు దుకాణాల పైన విజిలెన్స్ అధికారులు విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ కి తరలించి అధిక రేట్లకు విక్రయించడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఒక రైతుకి రెండు కట్టలు మాత్రమే ఇస్తాను అనడంతో మిగిలిన పొలం పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు బెంగ పెట్టుకున్నారు. ఇటీవల పుష్కరకాలంలో ఏనాడూ రైతులు ఇంత ఇబ్బంది పడ్డా పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోయినా, సకాలంలో డబ్బులు జమ కాకపోయినా, ఉన్నా పొలంలో పంట పండించే టందుకు రైతులు సమాయత్తమవుతున్న తరుణంలో ఎరువులతో రైతుల నడ్డి విరుస్తుంది ప్రభుత్వం. వర్షాకాలం నాటికి పుష్కలంగా సరుకు ఉంచవలసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సగం సరుకు మాత్రమే దిగుమతి చేసుకొని రైతులని నట్టేట ముంచుతుందని వాపోతున్నారు. ప్రస్తుత తరుణంలో భూములు కాంప్లెక్స్ ఎరువులు, రసాయనిక ఎరువులు వేస్తేనే తప్ప భూమిని అంటిపెట్టుకొని పంటలు పైకి లేవని పరిస్థితి నెలకొంది. ఇన్ని చేసిన అంతంత మాత్రమే దిగుబడి. అన్ని కాలాలు అధిగమించి చేతికి వచ్చే సమయానికి ఎట్లా ఉంటుందో దేవుడికే ఎరుక. ఈ నేపథ్యంలో రైతులకు ఎరువులు లేకపోవడంతో గోరు జుట్టు పైన రోకలి పోటులా ఉంది. జిల్లాస్థాయి విజిలెన్స్ అధికారులు వస్తే తప్ప మండల స్థాయి అధికారులు పట్టించుకునే పాపని పోవటం లేదు . వెరిసి రైతుల పరిస్థితి దినదిన గండం



నూరేళ్లు ఆయుష్ గా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు అందించి ఆదుకోవాలని ఎదురుచూస్తుంది. విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డిజి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల ప్రకారం పి. మహేష్, రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రాబడిన సమాచారం మేరకు ఏలూరు జిల్లాలో విజిలెన్సు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా వివిధ ప్రాంతాలలో ఏక కాలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఎరువులు షాపులు ఆకస్మిక తనిఖీ చేయగా ద్వారకాతిరుమల మండలం, సిహెచ్ పోతేపల్లి లో (1) మేస్సర్స్ శ్రీ సాయి ధన లక్ష్మి ట్రేడర్స్, (2) మేస్సర్స్ ఆగ్రోవెట్, పంగిడిగూడెం లో (3) మేస్సర్స్ లక్ష్మి ట్రేడర్స్ మరియు కామవరపుకోట మండలం తడికలపూడి లో (4) మేస్సర్స్ వెంకటరమణ ట్రేడర్స్, (5) మేస్సర్స్ మారుతి ఎంటర్ ప్రైజస్ ల నందు తనిఖీ చేయగా మేస్సర్స్ శ్రీ సాయి ధన లక్ష్మి ట్రేడర్స్, మేస్సర్స్ వెంకటరమణ ట్రేడర్స్ ల నందు '%ా%' ఫారం లేనందున రు.11,07,675/– విలువ కలిగిన 41.700 టన్నుల ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేయడమైనది. ఈ తనికీ విజిలెన్సు డీస్పీ సింగులూరి వెంకటేశ్వర రావు, విజిలెన్సు ఇన్స్పెక్టర్ పి . శివరామ కృష్ణ, విజిలెన్సు ఏవో జి . మీరయ్య, విజిలెన్సు ఎస్సై సిహెచ్. రంజిత్ కుమార్, కే . నాగరాజు, కే . సీతారాము, ద్వారకాతిరుమల, కామవరపుకోట మండల వ్యవసాయ శాఖాధికారులు మరియు రెవిన్యూ అధికారులు పాల్గొనడం జరిగినది.

# బడి వరలక్ష్మి జ్ఞాపకార్థం - రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం..

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి నగరంలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బడి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ 3వ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు [illegible] ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా అధ్యక్షులు బడి సుధాయాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ కు శ్రీకారం చుట్టారు. అనంతరం టేబుల్ టెన్నిస్ ఆడుతూ క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ "గత ప్రభుత్వం క్రీడల అభివృద్ధిని విస్మరించింది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి సాధిస్తూ క్రీడాకారులకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోంది" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ "బడి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె తనయుడు బడి సుధాయాదవ్ ఆధ్వర్యంలో ఇలాంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్ జరగడం ఎంతో ఆనందదాయకం. క్రీడాభివృద్ధికి, ప్రతిభావంతులైన ఆటగాళ్లను వెలికితీయడానికి ఈ వేదిక ఎంతో దోహదం చేస్తుంది" అని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బడి సుధాయాదవ్ మాట్లాడుతూ "రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారు. అందరికీ వసతి, భోజన సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేశాము. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను అభినందించారు.

# రైతులుకు సకాలంలో ఎరువులు అందించాలి..!

## –పంటలకు నష్ట పరిహారం కల్పించాలి..

## –సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి శ్రీ రాములు డిమాండ్..

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, ఈ మండలంలో భీమవరం, కొంగర వారి పల్లి, గంగిరెడ్డిపల్లి, బొప్పరాజు పల్లి, శానంభట్ల, కొటాల, అయితే పల్లి, తదితర గ్రామాలలో ఎరువులు సకాలంలో అందక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని, రైతులకు పంట పండించటానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించాలని, యూరియా, గ్రోమోర్, పంటలకు పురుగు పట్టకుండా మందులు అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ వారు సకాలంలో అందించాలని,చంద్రగిరి మండల కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ 15 రోజులు దాటితే రైతన్నలకు యూరియా ఏ విధంగా ఉపయోగపడదు ఇవాళ ఎన్నోసార్లు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కు సమాచారం అందించిన కొంతమంది రైతులకు మాత్రమే యూరియా బస్తాలు ముందే ఇచ్చి మిగిలిన రైతులకు యురియా లేకుండా చేస్తున్నారు . ఈరోజు రైతన్న ఫర్టిలైజర్ షాపుల్లోకి వెళ్లి రైతులు ఒక బస్తా కొనాలంటే 300 ఉన్న ఒక బస్తా యూరియా 450 రూపాయలకు అమ్ముతున్నారు. కావున తక్షణమే రైతన్నలకు యూరియా అందించాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చంద్రగిరి మండలం సమితి ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కేవై రాజా,పార్వతి,గీత, కళావతి, బాలకృష్ణ, ఫయాజ్,

# అన్నదాతకు అండగా వైకాపా

## అన్నదాత పోరుర్యాలీ పోస్టర్లు విడుదల చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి తొండూరు :



ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యమని అన్నదాత పోరు వ్యాలీ పోస్టర్లను కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎరువుల బ్లాక్ మార్కెటును నిరసిస్తూ అన్నదాతకు అండగా నిలిచేందుకు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వై ఎస్ మనోహర్ రెడ్డి , తొండూరు మండల ఇంచార్జ్ వై ఎస్ మదన్మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కు మద్దతు తెలుపుతూ ఎనిమిదిన్నరకు నిర్వహించే ర్యాలీ లో అన్నదాతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని, ఎరువుల కొరతతో రైతులు వరి ,ఇతర పంటలు పండించకుండా పాడి పరిశ్రమపై దృష్టి సాధిస్తున్నారని, ఎరువుల బ్లాక్ మార్కెట్ను నియంత్రించి, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజాదర్బార్

## ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వామని,ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. సోమవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమే కమై వారి సమస్యలను విని సంబంధిత అధికారు లతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారాని కి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను ఎర్రబెల్ల చెరువుకు తెప్పించడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్ర మం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాత పోరు ర్యాలీ విజయవంతం చేయాలి

## - వైఎస్ఆర్సీపి మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి

ప్రజాభూమి,వేంపల్లె



ఈనెల 9న వైఎస్ఆర్సీపి ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు ర్యాలీ ని విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, ఎరువులు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ఎండగట్టేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీ పులివెందులలోని పాత ఎమ్మెల్యే ఆఫీసు నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని అన్నదాతకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా, నాయకులు రామచంద్రా రెడ్డి, కటిక చంద్ర శేఖర్, భారతి, హబీబుల్లా, పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు లేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథ రిసార్ట్స్లోని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో బోగస్ ఓట్లు, డబుల్ ఎంట్రీలు, వలస వెళ్లినవారి పేర్లు, మరణించిన వారి పేర్లు, పెళ్లయి వేరే చోటకు వెళ్లిన వారి పేర్లను జాబితా నుండి తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. దొంగ ఓట్ల తొలగింపుపై పెద్ద స్థాయిలో యుద్ధం చేస్తున్నప్పటికీ దొంగ ఓట్లు అలాగే ఉన్నాయనివాటిని పూర్తిగా తొలగించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, టిడిపి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. జనవరి, ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశముందని, అందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు విజయకేతనం ఎగురవేసేలా ప్రతి నాయకుడు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ మరియు బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆదేశాల ప్రకారం కొడవలి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కల్యాణ్ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, మరిరెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మొల్ళి కృష్ణ ,30వేలు కానబోయిన నాగమణి 50 వేలు కొడవలి గ్రామంలో పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ బీసీ నాయకులు నక్క బద్రి, నక్క నారాయణమూర్తి కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క వంశీ, మచ్చ శ్రీను,రెడ్డం సూరిబాబు , కుక్క నాగశ్రీను,నక్క శివ,నక్క తిరుమూర్తులు, కానుబోయిన స్వామి, కొయ్య శ్రీనివాస్ జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

# వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు మద్ది పట్ల రామకృష్ణ

ప్రజా భూమి గండేపల్లి .



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలంటూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ సోమవారం మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. జగ్గంపేట నియోజవర్గ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్ వద్ద వరకు వెళ్లి ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, అవసరాల పార్థసారథి,తాళ్లూరు మధు కుమార్, కామేశ్వరరావు,అడబాల బాబి, కర్రి కృష్ణ, ఏడాకుల పవన్, వైయస్సార్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్రా శిక్షణ తరగతులకు హాజరవుదాం నిరక్షరాయతను తొలగిద్దాం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు అక్షర ఆంధ్రా ఉల్లాస్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య,ఎపిఓ వాసం శెట్టి త్రిమూర్తులు,గణాంక సహాయకులు పోలిశెట్టి రాజేష్ విచ్చేసారు. డిఆర్డిఎ తరపున అక్షర ఆంధ్ర వాలంటీర్ టీచర్ లకు ఏపీఎం ప్రశాంతి శిక్షణా నిర్వహణ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాయతను తొలగించే విధంగా అక్షర ఆంధ్ర శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఇంట్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రశాంతి, వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య,ఎపిఓ వాసం శెట్టి త్రిమూర్తులు,గణాంక సహాయకులు పోలిశెట్టి రాజేష్ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎరువులు యూరియా నిల్వల పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

ప్రజా భూమి,జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన అగ్రికల్చర్ అధికారి పవన్ కుమార్ డీఎస్పీ రవిచంద్ర సీఐ వెంకట సుభాష్ ఎస్సై జబీర్ లు ఎరువుల నిలువలను తనిఖీ చేసి అక్కడ ఉన్న రైతులతో కూడా వివరాలని తెలుసుకున్నాడం జరిగింది అక్కడ ఉన్న సిబ్బందికి రైతులకి తగు సూచనలు ఇవ్వడం జరిగింది జంగారెడ్డిగూడెం మండలంలో 120 మెట్రిక్ టన్న యూరియా నిలవ ఉందని రైతులు అవసరం మేరకే ఎరువులను వినియోగించుకోవాలని తెలియజేయడమైనదిఎరువులు యూరియా నిల్వలు రైతాంగానికి పుష్కలంగా ఉన్నాయి ఎరువులు యూరియా నిల్వల పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు అని అన్నారు